# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

సంపుటి:02 | సంచిక:90 | గురువారం | నవంబర్ 21, 2024 | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Kadapa, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana





ప్రభుత్వ విప్ ఆదేశాలతో దిగివచ్చిన ఫార్మా కంపెనీలు

# మహిళల జోలికి వస్తే కఠినంగా వ్యవహరిస్తాం



## అసెంబ్లీలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- మహిళల జోలికి వస్తే కఠినంగా వ్యవహరిస్తామని .. తాటతీస్తామని హెచ్చరించారు సీఎం చంద్రబాబు. మహిళలపై అత్యాచార ఘటనలపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. దీపం – 2 పథకం అమలు పూర్తిస్థాయిలో జరుగుతుందని తెలిపారు. అమరావతి నిర్మాణానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఉద్యోగాల కల్పన ప్రధాన ఉద్దేశంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని... 3,73,539 మందికి ఉద్యోగ కల్పన ధ్యేయంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు.ఉద్యోగాలు ఎక్కువ ఇచ్చే కంపెనీలకుఇన్సెంటివ్ ఎక్కువ ఇస్తామని ప్రకటించారు. మహిళలపై అత్యాచార ఘటనలపై సహించేది లేదని తేల్చి చెప్పారు. పిల్లల తప్పు కూడా ఉండదు... మనమే మానసికంగా సరిదిద్దాలని కోరారు. ఎవరైనా కరుడుగట్టిన నేరస్తులు ఉంటే చర్యలుంటాయని... కరుడుగట్టిన నేరస్థులు ఉంటే వాళ్ళ తాటతీస్తామని హెచ్చరించారు చంద్రబాబు. సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పైన మా ఆలోచన అని... ఓర్వకల్లు ను డ్రోన్ సిటీగా తయారు చేస్తామని తేల్చి చెప్పారు. లా అండ్ ఆర్డర్, ప్రజలకు అవసరమైన సేవలు టెక్నాలజీ అనుసంధానంతో చేస్తామని ప్రకటించారు బాబు. డ్రగ్స్ వ్యతిరేకంగా పెద్దఎత్తున ర్యాలీ చేపడతాం. పిల్లలకు కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

ఎవరైనా భూకబ్జాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నా" అని సీఎం చంద్రబాబు అసెంబ్లీలో అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ధ్యేయంతో ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని, గత ప్రభుత్వ పాలనలో ... ఎంత తవ్వితే అన్ని అక్రమాలు బయటకు వస్తున్నాయి. అప్పులు, తప్పులు, శాపాలు, నేరాలు ఒకదాని వెంట మరొకటి వస్తున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అసెంబ్లీలో బుధవారం రాష్ట్ర బడ్జెట్ పై మాట్లాడుతూ, ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో రాష్ట్రం ఒక వెంటి లేటర్ పై ఉంది. ఈ రాష్ట్రాన్ని బాగు చేయగలరా? అని ప్రశ్నించారు, కానీ నేను పారిపోను. పోరిపోలేను. ఆర్థిక వ్యవస్థల్ని చిన్నాభిన్నం చేశారు. విధ్వంసం చేశారు. అందుకే ప్రజలు విజ్ఞతతో నిర్ణయం తీసుకున్నారు. ఇక ప్రజల కోసమే పని చేస్తాం, సంక్షేమం, అభివృద్ధి కోసం ఒక్కొక్క ఇటుక పేరుస్తున్నాం.

ఒక్క రోజులో ఏ పని జరగదు. 162 రోజులు గడిచాయి, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం, అని సీఎం చంద్రబాబు అన్నారు.ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలూ గాడి తప్పాయి. అధికార యంత్రాంగం గాడి తప్పింది. వీటన్నిటినీ గాడిలో పెడుతున్నాం, అన్ని లెక్కలు తీస్తున్నాం, ఆధారాలు సేకరించాం, రూ.10లక్షల కోట్ల అప్పులు ఉనాయి. అయినా భయపడం అని సీఎం అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ప్రజల జీవన ప్రణామాలు మెరుగు పరుస్తాం. టీడీపీతోనే సంక్షేమం ఆరంభమైంది. కూడు, గూడు, గుడ్డ అందించాలని రెండు రూపాయలకే కిలో బియ్యం పథకానికి టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పునాది వేస్తే దేశ వ్యాప్తంగా ఫుడ్ సెక్యూరిటీ అమలు జరుగుతోందన్నారు. పేదలకు పెన్షన్, రైతులకు రూ.50లకే హార్స్ పవర్ విద్యుత్తు పథకానికి 40 ఏళ్ల కిందటే టీటీడీ నాందీ పలికిందన్నారు. 2014లో 16 వేల కోట్ల లోటు బడ్జెట్ తమ ప్రభుత్వం పని ప్రారంభిస్తే 120 సంక్షేమ పథకాలు ప్రారంభించాం. పించన్లు రూ.4వేలకు పెంచాం. 64 లక్షల మందికి పేదల భరోసా అందజేస్తున్నాం. వికలాంగులకు రూ.6వేలు, అనారోగ్య పీడితులకు రూ.10వేలు, రూ.15 వేలు ఇస్తున్నాం.

మిగతా 2లో

# ఓ కళామాతల్లి .. నీవెందుకిలా చేశావ్..?



కమ్మని గొంతునిచ్చావ్
..కాటికి పంపావ్..
పాటకోసం వెళ్తుంటే
పైలోకా నికి
తీసుకెళ్లావ్..
ఆ
పసిపాప
కు పావనిని
దూరం
చేశావ్..
ఏది జననం.. ఏది
మరణం..
ఎందుకింత
పితలాటకం..
ఎదిగే వయస్సులో ఎన్ని

కష్టాలు పెడతావో..
అంతా నువ్వే
అనుకుంటే అంతా
మాయ చేస్తావ్..
చక్కని గొంతు
నిచ్చావ్ ..
చల్లగా నీ ఒడిలోకి
చేర్చుకుంటావ్ ..
నీ మాయలో మనుషుల
జీవితాలతో
ఆడుకుంటావ్ ..
ఆ గొంతునెందుకు
నొక్కేసావో ..
ఆ కుటుంబానికి
దిక్కెవరు...

(కృష్ణ సింధు, ప్రజాభూమి ప్రతినిధి) దేవుడు నాటకంలో అంతా పాత్రదారులే.ఆ నాటకం లో ఎవరు పూర్తిగా పాత్ర పోషిస్తారో తెలియదు.ఏవరిని నిష్క్రమిస్తారో తెలియదు.ఆ జగన్నాటకం లో ఎవరు ఏ విదంగా బలి అవుతారో తెలియని వైచిత్రి.విధి నాటకంలో విగత జీవులుగా చేస్తుంటే విల విల లాడి పోతుంది ఆ ఇల్లు. ఈ రోజు నా స్నేహితురాలు గాయని పావని గాధ నిద్రలోకి వెళ్లి అందరికి అందనంత దూరంగా ఆ దేవుడు తీసుకెళ్లాడని ఆవేదనతో అందిస్తున్న అక్షరాలు... జీవిత ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఓ గాయనిగా రాణిస్తున్న తరుణంలో ఆ కళామాతల్లి ఓర్వలేక పోయిందో లేక ఎవరి కళ్ళకు కుళ్లు కలిగిందో ఆ కలామ తల్లి బిడ్డ కానరాని లోకాలకు వెళ్ళిపోయింది కళారంగం లో ఇప్పుడిప్పుడే కొత్త కొత్త అవకాశాలు వస్తుంటే ఆ కుటుంబం కోసం కసికూన ను ఒంటరిగా వదలలేక తప్పని పరిస్థితుల్లొ కన్నీటిని దిగమింగుకుని తన కంటాన్ని వినిపిస్తూ అందరి కళ్ళల్లో ఆనందాన్ని నింపే ప్రయత్నం చేస్తున్న అతి తక్కువ కాలంలో అందరికి దూరం చేసాడు ఆ దేవుడు. అవకాశం వచ్చిందని అసలు సమయం కూడా చుడుకోకుండా సూర్యడు ఉదయించి ఉదయించక ముందే తన పతితో పాటలు పాడుటకు బైటికి వస్తుంటే మృత్యువు వెంటబడింది.

మిగతా 2లో

## వర్రా రవీంద్రారెడ్డి కేసులో హైకోర్టు కీలక ఆదేశం..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రారెడ్డి హెబియస్ కార్పస్ పిటిషన్ పై హై కోర్టు తాజాగా విచారణ జరిపింది. అయితే ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసిన వర్రాకు ఏపీ హైకోర్టు అనుమతి ఇచ్చింది. అయితే వర్రాను అక్రమ నిర్భంధం చేసి ఆ విషయం కప్పి పుచ్చటానికి ఇతర అంశాలు క్రియేట్ చేశారని కోర్టుకు తెలిపారు పిటిషనర్ అడ్వకేట్. అలాగే హెడ్ క్వార్టర్ నుంచి డీఐజీని పంపి అరెస్టు అంశం పై ఇంటర్వ్యూలు.. కావాలని ఇప్పించారని కోర్టుకు వివరించారు పిటిషనర్.అయితే హై కోర్టులో వర్రాను హాజరు పరచాలని హై కోర్టు ఆదేశాలు ఇస్తే దిగువ కోర్టులో హాజరు పరిచినట్టు కోర్టు దృష్టికి తెచ్చారు పిటిషనర్.

మిగతా 2లో

# ఐదేళ్లే కాదు మరో పదేళ్లు చంద్రబాబే సీఎంగా ఉండాలి

## - అసెంబ్లీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో పదేళ్ల పాటు సీఎంగా చంద్రబాబే ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు ఉండటానికి చంద్రబాబు ముఖ్య కారణం అన్నారు. చంద్రబాబు దార్శనికత, నాయకత్వ పటిమతో రాష్ట్రం చాలా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా చేసి భారతదేశంలో తెలుగువారు భారతీయులు ఎక్కడా ఉన్నా.. నాలెడ్జ్ ఎకానమీ ప్రాతిపదికన చేసుకొని దేశమంతా విస్తరించిన విజినరీ చంద్రబాబు అని కొనియాడారు. అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూడా ఇబ్బందులు పెట్టి జైలులో పెట్టడం దుర్మార్గమన్నారు. ఆంధ్రప్రదేశ్ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమిగా అతి త్వరలోనే చేరుకుంటుంది. గత ముఖ్యమంత్రి పాస్ బుక్కుల్లో కూడా ముఖ్యమంత్రి ఫొటోలు పెట్టుకోవడం ఇబ్బందికరంగా అనిపించింది. గత ప్రభుత్వం ఎకానమీలో ఇబ్బందులకు గురి చేసింది. ఈ పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు అనుభవమే కారణమన్నారు. ఎల్లా ప్రగడ సుబ్బారావు పేరు పెట్టడం గొప్ప విషయం అన్నారు.

మిగతా 2లో

## నిజాలను ఎదుర్కొనే ధైర్యం కేసీఆర్‌కు ఉందా

వేములవాడ విజయోత్సవ సభలో ఉద్వేగ ప్రసంగం



2



2

## అవిశ్వాస తీర్మానాలపై గడువు రెండేళ్లకి కుదింపు

-మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

# కడప స్టీల్ అంటే కొబ్బరి కాయలు కొట్టే ప్రాజెక్టు

కడప స్టీల్ ప్లాంట్‌పై జగన్‌వి ఆస్కార్ డైలాగులు : షర్మిల

టెంకాయలు కొట్టి వినూత్న నిరసన



కడప స్టీల్ అంటే కొబ్బరి కాయలు కొట్టే ప్రాజెక్టు అంటూ వైఎస్ షర్మిలా రెడ్డి సెటైర్లు పేల్చారు. కడప కలెక్టర్ కార్యాలయం వద్ద కడప స్టీల్ ఫ్యాక్టరీ కోసం ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి వినూత్న నిరసన చేపట్టారు. కడప స్టీల్ ఫ్యాక్టరీ కి కొబ్బరి కాయ కొట్టి నిరసన తెలిపిన వైఎస్ షర్మిలా రెడ్డి... కడప స్టీల్ అంటే కొబ్బరి కాయలు కొట్టే ప్రాజెక్టు అంటూ చురకలు అంటించారు.

2

# సూపర్-6 హామీల విషయంలో ప్రభుత్వం ఫెయిల్

2

## తల్లి, చెల్లి పేరుతో ఎందుకు రాజకీయం చేస్తారు



మానవతా విలువల గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబుకు లేదని ఏపీ మాజీ సీఎం జగన్ విమర్శించారు. తల్లి, చెల్లి పేరుతో ఎందుకు రాజకీయం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఆయన తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు రాజకీయాల కోసం ఏ గడ్డి అయినా తినడానికి వెనుకాడరు అని దుయ్యబట్టారు. తల్లిదండ్రులు బతికి ఉండగానే ఎప్పుడైనా వారిని ప్రజలకు చూపించారా..? రాజకీయంగా ఎదిగాకైనా పేరెంట్స్ ను నీ ఇంటికి పిలిచి రెండు పూటలా..? భోజనం పెట్టి సంతోషంగా పంపించావా..? అని ప్రశ్నించారు. కనీసం ఒక్కసారైనా కలిసి ఉన్నారా..? కాలం చేసిన తరువాత కనీసం తలకొరివి పెట్టావా అని నిలదీశారు జగన్.మరోవైపు తనపై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై, మా తల్లి, చెల్లిపై అసభ్య పోస్టులు పెట్టారు. వ్యక్తిత్వ హననం చేసేలా పోస్టులు ఎలా పెడతారని ప్రశ్నించారు. వర్రా రవీందర్ రెడ్డి పేరుతో ఫేక్ ఐడీ క్రియేట్ చేశారు. మా కుటుంబంలో విబేదాలు ఉన్నాయి. మీకు కుటుంబం ఉంది కదా..? అని ప్రశ్నించారు.

## ఐదేళ్లే కాదు మరో పదేళ్లు చంద్రబాబే సీఎంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

సమర్థులైన నాయకుడు ఉంటే ఎలా ఉంటుందనేది చంద్రబాబును చూసి తెలుసుకోవచ్చని అసెంబ్లీలో చేసిన ప్రసంగంలో ప్రశంసించారు. విజయవాడ వరదల సమయంలో అధికార యంత్రాంగాన్నని దగ్గర ఉండి నడిపిన తీరు అభినందనీయమని ...తెలుగు వారు ప్రపంచ వ్యాప్తంగా ఉండటానికి చంద్రబాబు ముఖ్య కారణమని గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బుడమేరుకు వరదలు వచ్చాయని .. ప్రతినెల ఒకటో తేదీన కూటమి ప్రభుత్వం లో వేతనాలు ఇస్తున్నా మని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియలేదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు, అప్పులు ఈ ప్రభుత్వానికి సవాల్ గా మారాయని అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేశామని తెలిపారు.

# మహిళల జోలికి వస్తే కఠినంగా వ్యవహరిస్తాం

మొదటిపేజీ తరువాయి

హర్యానా రూ. 2500లు, తెలంగాణలో రూ. 2016లు ,తమిళనాడులో రూ. 1200లు, యూపీలో రూ. 1000లు చొప్పున పెన్షన్లు ఇస్తున్నారని సీఎం ఇవరించారు. , దేశంలో అతిపెద్ద ఈ సంక్షేమ పథకానికి రూ. 33000 కోట్లు భర్తిస్తున్నామని , ఆర్థిక పరిస్థితిని ఆధారం పేదల కోసం 198 అన్నా క్యాంటీన్లు ప్రారంభించామని, పాతవన్నీ మళ్లీ ప్రారంభిస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో అన్నా క్యాంటీన్ పెడతాం. ఇప్పటికే 101 అన్నా క్యాంటీన్ ను పని చేసున్నాయని, వాటి ద్వారా కోటీ 18 లక్షల మంది భోజనం చేశారని వివరించారు. విజయవాడ లో వరదలొస్తే బాధితులకు ఆదుకునేందుకు ప్రజలే ముందుకు రూ.500 కోట్లు విరాళం ఇచ్చారంటే.. అదీ ప్రభుత్వంపై విశ్వసనీయత అన్నారు. ఆడబిడ్డలకు దీపం 2లో ఉచితంగామూడు సిలిండర్లు ఇస్తాం. 49,40,000 మందికి ఉచిత సిలెండర్లు. రేషన్ కార్డు, ఆధార్ ఉంటే చాలన్నారు. రాష్ట్రంలో 83 లక్షల టన్నుల చెత్త పేరిగింది. అక్టోబర్ నాటికి పూర్తి గా చెత్త తీసే బాధ్యత చేపట్టాం. చెత్తను పన్ను రద్దు చేశాం అని సీఎం చంద్రబాబు అన్నారు.మత్స్యకార కుటుంబాలను దెబ్బతీసేందుకు 217 జీవో తెచ్చారు. ఆ చెరువులో ఉపాది కల్పించేందుకు ఈ జీవోను రద్దు చేశామన్నారు. గీత కార్మికుల కులవృత్తికి ఆధారంగా 10 శాతం మద్యం షాపులు కేటాయించాం. అర్చకుల జీతాలు..రూ. 15 వేలకు నాయి బ్రాహ్మణుల జీతాలు కు రూ.25 వేలు పెంచామన్నారు. చేనేతకు జీఎస్టీ రద్దు చేశారు. ధాన్యం కొనుగోళ్లల్లో రూ.1640 కోట్లు బకాయి చెల్లించాం. రైతుల ధాన్యం కొనుగోలు.. రైతులు, 440 కోట్లు చెల్లించాం అన్నారు. .అభివృద్ధి చేస్తే ఆదాయం వస్తుంది. ఆదాయంతో సంపద పెరుగుతుంది. ఈ సంపదను ప్రజలకు పంచితే సంక్షేమం అమలు జరుగుతుంద న్నారు..

దేశంలో పట్టణాల్లో ఎక్కువ జనం ఉంటారు.కానీ ఏపీలోని పట్టణాల్లో జనం తక్కువ మంది ఉన్నారు, ఏపీలోనే తక్కువ తలసరి ఆదాయం. ఈ స్థితిలో అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. కేంద్రం రూ.15000 కోట్లు ఇచ్చింది. . పోలవరం గేమ్ చేంజర్ ఆ విషయాన్ని చెబుతున్నా . నదుల అనుసంధానంతో అభివృద్ధి పురోగతి పడుతుంది, ఇప్పటికే రూ. 12,107 కోట్లు కేంద్రం మంజూరు చేసిందన్నారు. కేంద్ర ఇచ్చిన డబ్బులు దారి మళ్లించారు. రూ. 4500 మళ్లించారు. ఈ స్థితిలో రూ. 4500 చెల్లించి కేంద్రం నుంచి డబ్బులు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. .. జల్ జవన్ మిషన్ 45 శాతం నిధులతో ఇతర రాష్ట్రాల్లో లక్షల కోట్లతో ఇంటికి ఇంటికి కుళాయి నీరు ఇస్తున్నారు. అమృత్ కింద మనం కూడా నీరు ఇస్తాం అన్నారు. రోడ్డు నాగరికతకు చిహ్నం. రైతు పండించే పంటను మార్కెట్కు పంపించే అవకాశం. గ్రామాల్లో విరక్తి కలుగుతోంది. 860 కోట్లు మంజూరు చేశాం. సంక్రాంతి నాటికి రోడ్ల గుంతలు పూడుస్తారని వివరించారు. ఏపీలో 10లక్షల ఎకరాల్లో సాగు కోసం ఎత్తిపోతల పథకాలు తీసుకువస్తే.. పోతూ పోతూ మోటార్లు అమ్ముకున్నారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రస్తుతం 4 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వలేని స్థితి. పేదలపై భారం పడకూడదు. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే విధంగా రూ.1,20,000 కోట్లతో జాతీయ రహదారుల ప్రాజెక్టులు చేపడుతున్నామని, మెగా డీఎస్సీతో 16, 347 ఉద్యోగాలు ఇస్తామన్నారు.

ప్రశ్నోత్తరాల్లో అయోమయం

ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో అధికారుల పనితీరుపై స్పీకర్ అయన్న పాత్రుడు అసహనం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల విషయంలో సభలో అయోమయం నెలకొంది. ఒక శాఖ ప్రశ్నలు వేరే శాఖలకు చేరటంతో స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉభయసభల్లో మంత్రికి ఒకే ప్రశ్న రావడంపైనా మండిపడ్డారు స్పీకర్.

ఈ అయోమయానికి కారణం అధికారుల నిర్లక్షమే స్పీకర్ ఆగ్రహించారు. అధికారులు తమ శాఖకు వచ్చిన ప్రశ్నలను వేరే శాఖలకు ఎలా పంపుతారంటూ స్పీకర్ ప్రశ్నించారు. ఇళ్ళ స్థలాల, ఇళ్లు పంపిణీకి సంబంధించిన ప్రశ్న రెవెన్యూకు ఎలా వేస్తారని స్పీకర్ అడిగారు. అధికారులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల పనులు విషయంలో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుకు ప్రశ్న వెళ్లింది. ఇదే సమయంలో మండలిలో గాలేరు నగరి, హంద్రీనీవా అనుసంధాన ప్రాజెక్టుపై ప్రశ్న ఇచ్చారు. దీనిపైనా స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకే మంత్రికి ఉభయసభల్లో ఎలా ప్రశ్న వేస్తారనే కృశ్చన్ చేశారు. ఉభయ సభల్లో మంత్రికి ఒకే సమయంలో ప్రశ్న రావడంపై విస్మయం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరుతో ప్రశ్నత్తరాల సమయంలో సభలో కాసేపు అయోమయ పరిస్థితి నెలకొంది.

## సూపర్-6 హామీల విషయంలో ప్రభుత్వం ఫెయిల్

ప్రజాభూమిప్రతినిధి, తాడేపల్లి:

సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. హామీలు అమలు చేయలేకే చంద్రబాబు బడ్జెట్ ఆలస్యం చేశారు. బడ్జెట్ ప్రవేశపెడితే రాష్ట్రానికి ఉన్న అప్పులు చూపించక తప్పదని చెప్పారు. అబద్ధాలనే నిజాలుగా నమ్మించే యత్నానికి తెరలేపిన చంద్రబాబు సర్కార్‌పై వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు అబద్ధాలు చెప్పారు. ఆయనను బొంకుల బాబు అని ఎందుకు అనకూడదు?'' అంటూ వైయస్ జగన్ మండిపడ్డారు.

తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ మీడియా సమావేశంలో మాట్లాడారు.బడ్జెట్ పేజీ నెం.14. 16 రెండు పేజీలు చూస్తే.. రాష్ట్ర అప్పులు 2018–19 నాటికి రూ.2.57 లక్షల కోట్లు అని చూపారు. దానికి గవర్నమెంట్ గ్యారెంటీ రూ.55 వేల కోట్లు కూడా కలిపితే అప్పటికి రాష్ట్ర అప్పు మొత్తం రూ.3.13 లక్షల కోట్లు. అలాగే 2024లో వైయస్సార్‌సీపీ దిగిపోయే నాటికి ఉన్న అప్పులను అదే పేజీలో చూపారు. అప్పులు రూ.4.91 లక్షల కోట్లకు ఎగబాయాయని, గవర్నమెంట్ గ్యారెంటీ అప్పులు మరో రూ.1.54 లక్షల కోట్లు, రెండూ కలిపితే మొత్తం అప్పు 6.46 లక్షల కోట్లు అని తేల్చారు. అది బడ్జెట్‌లోనే కాకుండా, 2023–24లో కాగ్ రిపోర్ట్ (పేజీ నెం.18. 20)లో చూపారు. అందుకే మరోసారి చంద్రబాబును అడుగుతున్నాను. అయ్యా, అబద్ధాల చెప్పడం ధర్మమేనా? రూ.10 లక్షల కోట్లు, రూ.12 లక్షల కోట్లు.. చివరకు ఎన్నికల నాటికి రూ.14 లక్షల కోట్లు అని చెప్పడం ధర్మమేనా? చంద్రబాబు, ఆయన అనుకూల ఎల్లో మీడియా అదే దుష్ప్రచారం చేస్తూ. ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్ (వ్యవస్థీకృత నేరం) చేశారు. చంద్రబాబు తన గుండెల మీద చేయి వేసుకుని, ప్రజలకు చెప్పాలి.అధికారంలోకి వచ్చి 6 నెలలైంది. అధికార యంత్రాంగమంతా ఆయన చేతుల్లో నే ఉంది. తన చేతుల్లో ఉన్న అధికారులతోనే బడ్జెట్ తయారు చేయించి, సభలో ప్రవేశపెట్టారు. అందులోని అధికారిక లెక్కలను కాగ్ కూడా ధృవీకరించింది. ఆ తర్వాత కూడా నీ హయాంలో, నీ అధికారుల చేత నీవు ప్రవేశ పెట్టిన నీ బడ్జెట్, నీ లెక్కలను కాగ్ ధృవీకరించిన తర్వాత, సభలో పెట్టిన తర్వాత కూడా.. ఈ అప్పుల గురించి, మీరు ఖరారు చేసిన వివరాల మీద మీరే ఒప్పుకోకపోతే.. ఇక అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టారు?. చెప్పే అబద్ధాలకు ఒకటే బొంకు.

అందుకే బొంకుల బాబు అని చంద్రబాబును ఎందుకు అనకూడదు? స్పిల్ ఓవర్ అక్కౌంట్స్ మీద కూడా అదే దుష్ప్రచారం. అవి ఏటా ఉంటాయి. ప్రతి బడ్జెట్ నుంచి, మరో బడ్జెట్‌కు స్పిల్ ఓవర్ బిల్స్ ఉంటాయి. అలా 2019లో చంద్రబాబు దిగిపోతూ మాకు పెట్టిపోయిన బిల్లులు ఏకంగా రూ.42,183 కోట్లు. బహుషా ఏ ప్రభుత్వం కూడా ఆ స్థాయిలో గిఫ్టలు ఇవ్వదు. అయినా మేము చిరునవ్వుతో చెల్లించాం. 2014–19 మధ్య ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి రూ.28,457 కోట్లు ఎక్కువ అప్పు చేశారు. అది కాగ్ నివేదికలోనే ఉంది. కేంద్ర ఆర్థిక శాఖ నివేదికలో కూడా ఉంది. ఆ మేరకు మా ప్రభుత్వ హయాంలో అప్పులపై కోత పడింది. ఆ విధంగా చూస్తే.. మా హయాంలో చేసిన ఎక్కువ అప్పు కేవలం రూ.1647 కోట్లు మాత్రమే. మరి ఎవరు ఆర్థిక విధ్వంసకారుడు. ఎవరు క్రమశిక్షణతో నడిచారు అన్నది ఈ డేటా చూస్తే అర్థమవుతుంది.

చంద్రబాబు హయాంలో కోవిడ్ వంటి మహమ్మారి లేదు. అదే మా హయాంలో రెండేళ్లు ఆ పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ కూడా చూస్తే.. చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి రూ.1.32 లక్షల కోట్ల అప్పు ఉండగా, 2019 నాటికి అది రూ.3.13 లక్షల కోట్లకు చేరుకుంది. అంటే అప్పులు ఏటా సగటున 19.54 శాతం పెరిగాయి. అదే మా ప్రభుత్వం దిగిపోయే నాటికి అప్పులు రూ.6.46 లక్షల కోట్లు కాగా, ఆ పెరుగుదల (సీఏజీఆర్) 15.61 శాతం మాత్రమే. అంటే చంద్రబాబు హయాంలో కంటే మా హయాంలో 4 శాతం తక్కువ. అలాగే నాన్ గ్యారెంటీ అప్పులు కలిపి చూసినా, చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి రూ.8600 కోట్లు ఉంటే, 2019 నాటికి అవి రూ.77వేల కోట్లకు చేరాయి.అదే మా హయాంలో ఆ అప్పులను రూ.2 వేల కోట్లు తగ్గించాం. అంటే మేము దిగిపోయేనాటికి నాన్ గ్యారెంటీ అప్పులు రూ.75వేల కోట్లు.

ఆ మేరకు చంద్రబాబు హయాంలో నాన్ గ్యారెంటీ అప్పులు 54.98 శాతం పెరిగితే, మా హయాంలో అది –0.48 శాతం.తన హయాంలో 2014–19 మధ్య రాష్ట్ర వృద్ధి రేటు 13.5 శాతం ఉంటే, అది 2019–24 మధ్య మా హయాంలో 10.6 శాతానికి పడిపోయిందని చెప్పారు. అయ్యా, చంద్రబాబు నీ హయాంలో కోవిడ్ లేదు. ఆ టైమ్‌లో దేశ వృద్ధి రేట్ చూస్తే.. కోవిడ్ వల్ల, దానికి ముందు 5 ఏళ్లతో పోల్చి చూస్తే.. అన్ని రాష్ట్రాల్లో అది తగ్గింది. అలాగే దేశంలో కూడా చూస్తే.. 10.97 శాతం నుంచి 9.82 శాతానికి వృద్ధిరేటు తగ్గింది.

సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడం లేదు. దాంట్లో చాలా చిన్న అంశం గ్యాస్ సిలిండర్ పంపి ణీ. అందులో పెద్దవి ఏమిటంటే.. చిన్నపిల్లలకు నీకు రూ.15 వేలు అని, వాళ్ల అమ్మ కనిపిస్తే నీకు రూ.18 వేలు అని, ఆ ఇంట్లో అత్త కనిపిస్తే నీకు రూ.48 వేలు.. సంతోషమా? ఇంట్లో పిల్లాడు కనిపిస్తే నీకు రూ.36 వేలు అని, రైతు కనబడితే నీకు రూ.20 వేలు అనేవారు. అవన్నీ పెద్దవి. అందులో మోసం చేశారను కుంటే.. చిన్నవైనా గ్యాస్ సిలిండర్లు. మహిళలకు ఉచిత బస్సు. సిలిండర్లపై ఒక్కొక్కరు ఒక్కోమాట.

రాష్ట్రంలో యాక్టివ్ సిలిండర్లు 1.55 కోట్లు. ఆయిల్ కంపెనీల డేటా ఇది. ఆ లెక్కన ఒక్కోటి రూ.895. ఏటా మూడు సిలిండర్లు. మొత్తం కలిపితే రూ.4200 కోట్లు. బడ్జెట్‌లో పెట్టింది రూ.895 కోట్లు. అంటే ఒక సిలిండర్ కూడా ఇవ్వరు. ఒక సిలిండర్ ఇవ్వాలన్నా రూ.1400 కోట్లు కావాలి. కానీ ఆ కేటాయింపు లేదు. అది దారుణ మోసం.

## ఓ కళామాతల్లి ..నీవెందుకిలా చేశావ్..?

మొదటిపేజీ తరువాయి

అయ్యో అని గట్టిగా కేకలు వేసే లోపు అసువులు బాసింది ఆ బంగారుతల్లి పావని. ఈ దుస్సంఘటన బుధవారం గుంటూరులో జరగడం ఆత్యంత బాధాకరం.

గాయని పావని ఘోర ప్రమాదం లో చనిపోవడం కలా రంగం నివ్వెర పోయింది. తన భర్త కృష్ణ తో బైకు పై పాటలు పాడేందుకు పోతు న్న సమయంలో వెనుక నుంచి ఓ ప్రవేటు కళాశాల బస్సు ఢీకొట్టడంతో గాయని పావని అక్కడికక్కడే దుర్మరణం చెందగా ఆమె భర్త తీవ్ర గాయాలయ్యి చికిత్స పొందుతూ ఉన్నాడు.

వీరికి 14 నెలల పాప ఉంది.ఆ తల్లి మరణం తో ఆ చిన్నారి జీవితం అస్తవ్యస్తంగా తయారైనది చెప్పాలి. దేవుడు ఆడిన వింత నాటకం లో ఆ కు టుంబం పూర్తిగా విషాదం లో మునిగిపోయింది. కళారంగం మొత్తం తీవ్ర మనోవేదనకు గురైనది.

ఆమె భౌతిక ఖాయం చూడడానికి ఆమె ఆత్మీయులు అనేక ప్రాంతాల నుండి కళాభిమానలు కదిలి రావడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఈ హృదయవిధారకర సంఘటన చూసి అందరి హృదయాలు ఆవేదనతో తల్లడిల్లి పోయాయి.

## అవిశ్వాస తీర్మానాలపై గడువు రెండేళ్లకి కుదింపు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

టూరిజం పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఈ క్రమంలో మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించింది. జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్‌ఫ్రా ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ 2019 రిపీట్ చేయాలని క్యాబినెట్‌లో ప్రతిపాదించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లో ఛైర్మన్లపై అవిశ్వాసం పెట్టే చట్ట సవరణ బిల్లును ఆమోదించింది. అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల నుంచి రెండేళ్లకి కుదిస్తూ సవరణ చేశారు.2024-25 కొత్త క్రీడా పాలసీకి క్యాబినెట్‌లో ఆమోదం లభించింది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ పేరును ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్)గా మారుస్తూ క్యాబినెట్ తీర్మానించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కోసం గృహ నిర్మాణ శాఖ చేసుకోనున్న ఒప్పం దానికి క్యాబినెట్‌లో తీర్మానం లభించింది. ఏపీ టవర్స్ లిమిటెడ్‌ను ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌లో విలీనం చేసేందుకు మంత్రి వర్గం ఆమోదించింది.

ఏపీ టవర్స్ లిమిటెడ్‌కు చెందిన మూల ధనం, ఆస్తులు, అప్పులు బదలాయిస్తూ క్యాబినెట్‌లో ప్రతిపాదన చేశారు.రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎస్ఐపీబీ నిర్ణయాలకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. పీడీ యాక్ట్ పటిష్ఠం చేస్తూ సవరణ బిల్లుకు, లోకాయుక్త చట్టసవరణ బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపంది. లోకాయుక్త నియామకంలో ప్రతిపక్ష నేత లేనప్పుడు ఏం చేయాలనే దానిపై మంత్రి వర్గం చర్చించింది. పార్లమెంట్‌లో అనుసరించిన విధానం కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది. ఆలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించే చట్టసవరణ బిల్లును క్యాబినెట్ ఆమోదించింది.

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. అమరావతి సాంకేతిక కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలను క్యాబినెట్ ఆమోదించింది. టెండర్లు పిలిచి అమరావతి పనులు కొనసాగించేలా సాంకేతిక కమిటీ ప్రతిపాదనలు చేసింది.

## కడప స్టీల్ అంటే కొబ్బరి కాయలు కొట్టే ప్రాజెక్టు

ప్రజాభూమిప్రతినిధి,కడప

కడప స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని.. చెల్లి పెళ్లి చేయాలి మళ్లీ మళ్లీ అన్నట్లుగా తయారైందని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల సెటైర్లు వేశారు. బుధవారం కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఆమె కాంగ్రెస్ నేతలతో కలిపి మీడియా ముందే కొబ్బరికాయలు కొట్టి వినూత్నంగా నిరసన తెలిపారు.

అనంతరం షర్మిల మీడియా సమావేశంలో మాట్లాడారు. కడప స్టీల్ అంటే కొబ్బరికాయలు కొట్టే ప్రాజెక్టు అని.. ముఖ్యమంత్రులు మారడం, కొబ్బరి కాయలు కొట్టడం ఇదే తంతుగా మారిందని మండిపడ్డారు. గత ఐదేళ్లలో స్టీల్ ప్లాంట్ కోసం జగన్ చేసిందేమీ లేదని.. కేవలం టెంకాయలు కొట్టే ఫ్యాక్టరీ గానే పాలకులు దీన్ని తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్ రెడ్డి.. కడప స్టీల్ ప్లాంట్ కోసం ఏం చేశారని నిలదీశారు. ఇలాంటి నాయకులను ఎన్నుకునే ముందు ప్రజలు ఆలోచించుకోవాలని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం, కడప ప్రాంత అభివృద్ధి కోసం వైఎస్సార్ చిత్తశుద్ధితో కడప స్టీల్ ప్లాంట్ తీసుకొచ్చారని.. 10 వేల ఎకరాల్లో రూ.20 వేల కోట్ల పెట్టుబడితో 20 మిలియన్ టన్నుల సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలనేది ఆయన ఆశయమని షర్మిల చెప్పారు. 'ఉక్కు పరిశ్రమ ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షం గా ఉద్యోగాలు కల్పించే ఛాన్స్ ఉంది. వైఎస్సార్ చనిపోయిన తర్వాత వచ్చిన నాయకులందరూ స్టీల్ ప్లాంట్ ఊసే లేకుండా చేశారు. సెయిల్ ద్వారానే ప్లాంట్ నిర్మించాలని విభజన హామీల్లో ఉంది. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరిగేది. బీజేపీ ఏపీ పట్ల చిన్న చూపు ఉంది. ప్రత్యేక హోదాతో పాటు మిగిలిన హామీలను సైతం ఆ పార్టీ తుంగలో తొక్కింది.' అని షర్మిల మండిపడ్డారు. 2019 లో అధికారంలోకి వ చ్చాక కూడా జగన్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని విస్మరించారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మూడేళ్లలో నిర్మాణా న్ని చేపట్టి తన చిత్తశుద్ధిని నిరూపించుకుంటానని జగన్ అప్పుడు ఆస్కార్ డైలాగు లు చెప్పారు. అధికారం, ప్రాంతా లు, కంపెనీలు మారుతున్నా స్టీల్ ప్లాంట్ నిర్మాణం మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. పదేళ్లు ఎంపీగా ఉన్న వైఎస్ అవినాష్ కడప స్టీల్ ప్లాంట్ కోసం పార్లమెంట్‌లో ఏం చేశారో సమాధానం చెప్పాలి. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీకి వెళ్లని జగన్‌కు ఎమ్మెల్యే పదవి ఎందుకు.?. ప్రతిపక్ష హోదాకు అవసరమైన ఎమ్మెల్యేలను గెలిపించుకోలేని ఆయన.. ప్రతి పక్ష హోదా కావా లని అడగడం సిగ్గుచేటు. కడప ప్రాంత అభివృద్ధికి స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ పార్టీ ఉద్యమబాట పడుతుంది. అవసరమైతే నిరాహార దీక్ష సైతం చేస్తాం.' అని షర్మిల పేర్కొన్నారు. అటు, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిని కఠినంగా శిక్షిం చాలని షర్మిల డిమాండ్ చేశారు. 'నాతో పాటు వైఎస్ విజయమ్మ, సునీతపై పోస్టులు పెట్టించింది వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి అని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. అలాంట ప్పుడు ఆయన్ను ఎందుకు అరెస్ట్ చేసి విచారిం చడం లేదు.?. వైసీపీ సోషల్ సైకో వర్రా రవీంద ర్ రెడ్డి కేసులో అవినాష్‌ను విచారించి అరెస్ట్ చేయాలి. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులకు సజ్జల భార్గవరెడ్డి మూలకారణం. ఆయన్ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు.' అని షర్మిల నిలదీశారు.

## నిజాలను ఎదుర్కొనే ధైర్యం కేసీఆర్‌కు ఉందా

ప్రజాభూమిప్రతినిధి,వేములవాడ :

తాము అధికారంలోకి వచ్చి పదినెలల్లోనే పదవి దిగిపోవాల్నా.. వారి పదేండ్ల పాలనలో చేపట్టని అభివృద్ధని పది నెల్లల్లోనే చేసి చూపించాం అని సీఎం రేవంత్ అన్నారు. బుధవారం వేములవాడ రాజన్నను దర్శించుకున్న తర్వాత జరిగిన సభలో ఉద్వేగంగా ప్రసంగించారు. రైతులకు రుణమాఫీ చేశామని కేసీఆర్ సభకు వస్తే లెక్కలు అప్పజెప్తామని అన్నారు. నిజాలను ఎదుర్కొనే ధైర్యం కేసీఆర్‌కు లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోయినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని సీఎం రేవంత్ అన్నారు. వేములవాడ విజయోత్సవ సభలో ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ హయాంలోనే సాగు నీటి ప్రాజెక్టులు నిర్మించామన్నారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పనిచేసి ఉంటే సాగునీటి ప్రాజెక్టులు ఎందుకు పెండింగ్‌లో ఉంటాయని ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలు ప్రజల కోసం పనిచేయలేదన్నారు. కరీంనగర్‌లో బండి సంజయ్ కుమార్ రెండు సార్లు ఎన్నికయ్యారని, అయినా కరీంనగర్‌లో ఏం అభివృద్ధి సాధించారని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి ఒక్క కాంగ్రెస్ మాత్రమే కట్టుబడి ఉందన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు అభివృద్ధిని అడ్డుకునేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.మాజీ సీఎం కేసీఆర్ గడీలను కూల్చేందుకు పాదయాత్ర చేశామని సీఎం అన్నారు. పదేళ్లలో కేసీఆర్ చేయలేని పనులను తాము చేసి చూపించామన్నారు. రాష్ట్రానికి రూ.ఏడు లక్షల కోట్లు అప్పులు మాత్రమే మిగిలచారని అన్నారు. తాము రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పదేళ్ల మీ ప్రభుత్వంలో చేసిన రుణమాఫీ 10నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన రుణమాఫీపై లెక్కలు చెబుతామన్నారు. నిరుద్యోగ సమస్యపై తెలంగాణ ఉద్యమం నడిచిందని పదేళ్ల మీ పరిపాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ప్రజాపాలన ఏర్పడి పది నెలల కాలంలోనే 50వేల ఉద్యోగాలు ఇచ్చామని, దమ్ముంటే ఎల్బీ స్టేడియంకు రావాలని 50వేల తలకాయలు చూపెడతానని లేకపోతే క్షమాపణ చెబుతానన్నారు. కాళేశ్వరం పేరిట లక్ష కోట్ల ప్రజాధనం వృధా చేశారన్నారు. కొండపోచమ్మ సాగర్ నుండి తన ఫామ్ హౌస్ కు ప్రత్యేకంగా కాలువ నిర్మించుకొని నీటిని తరలించుకుపోయారన్నారు. తెలంగాణలో పరిశ్రమలు పెట్టొద్దా ప్రజలకు చెప్పాలని, భూసేకరణ జరగకపోతే పరిశ్రమలు ఎలా వస్తాయని ప్రశ్నించారు.

## వర్రా రవీంద్రారెడ్డి కేసులో హైకోర్టు కీలక ఆదేశం..!

మొదటిపేజీ తరువాయి

ఇక ఈ కేసులో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వం సహా ప్రతివా దులకు హై కోర్టు ఆదేశం ఇవ్వగా.. పౌర హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు పిటిషనర్. అయితే వర్రా అరెస్టు పై పుల్లూరు టోల్ ప్లాజా సీసీ టీవీ ఫుటేజ్ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చిన హై కోర్టు.. తదుపరి విచారణ ఈ నెల 29కి వాయిదా వేసింది.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# కర్నూలు నుండి కోర్టుల తరలింపు తగదు

## -మూడు రోజులపాటు న్యాయవాదుల విధుల బహిష్కరణ



ప్రజాభూమి, హిందూపురంటౌన్

కర్నూలు నుండి లోకాయుక్త, మానవ హక్కుల న్యాయ స్థానాలను అమరావతికి తరలింపు కు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానిక న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశమైన న్యాయవాదులు ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. బుధవారం నుండి మూడు రోజులపాటు విధులు బహిష్కరించాలని నిర్ణయించారు. అనంతరం అసోసియేషన్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు ఉన్న న్యాయస్థానాలను అమరావతికి తరలించేందుకు చర్యలు తీసుకోవడం శోచనీయమన్నారు. కర్నూలును న్యాయ రాజధానిగా ప్రకటించి న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను దశలవారీగా తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు రామ చంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగేంద్ర, సిద్దు, శివశంకర్, మురళి, సంపత్ కుమార్, ఉదయ సింహారెడ్డి, సుధాకర్, మనోహర్ రెడ్డి, ఆసిఫ్, ఆంజనేయులు, మనోహర్, రత్న కుమార్, సతీష్ పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలి

## -ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురంటౌన్



చిన్నారుల ఆరోగ్యం పై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని న్యాయవాదులు కళావతి, సంతోషి కుమారి, నవేరా, రవిచంద్ర పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని న్యూ హస్నాబాద్ అంగన్వాడి కేంద్రంలో లోక్ అదాలత్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడేళ్ల లోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఐదేళ్ల వయస్సు రాగానే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. 14 సంవత్సరాల వరకు ఖచ్చితంగా నిర్బంధ విద్యను అమలు చేయడం జరుగుతుందని, తల్లితండ్రులు తమ పిల్లలను పనుల్లోకి పంపించకుండా పాఠశాలలకు పంపి విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. చిన్నతనం నుండి పిల్లలకు మంచి అలవాట్లను నేర్పిస్తూ సమాజం పట్ల అవగాహన కల్పించాలని తల్లులకు తెలిపారు. అనంతరం చిన్నారులకు పెన్సిళ్ళు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గురునాథ్, అంగన్వాడీ కార్యకర్త రాజేశ్వరి, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, లోక్ అదాలత్ శారద పాల్గొన్నారు.

# 26న మహాధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాభూమి, రాప్తాడు



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న ఈ నెల 26 న నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు కేంద్రం మోడీ ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా లిఖితపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిఐటియు నాగేంద్ర కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, మండలం ప్రాంతీయ కమిటీ సభ్యులు పోతులయ్య, సిఐటియు రాప్తాడు హమాలీలు మధు,శేషు,అజయ్ ,భాస్కర్, ప్రజా నాట్యమండలి శ్రీనివాసులు పుల్లన్న , పాల్గొన్నారు.

# వినియోగదారుల సంఘాల సభ్యులు లేకుండా ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు విచారకరం

## రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్

ప్రజాభూమి, అనంతపురము



రాష్ట్ర వ్యాప్తంగా ధరల నియంత్రణ కమిటీల్లో వినియోగదారుల సంఘాల సభ్యులను నియమించకపోవడం విచారకరమని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. “నిత్యావసర వస్తువులు, పండ్లు కూరగాయలు, తదితర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వీటిని నియంత్రించవలసిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ధరల నియంత్రణ కమిటీలలో కేవలం అధికారులను స్టోర్ డీలర్ అసోసియేషన్ వారిని కమిటీలలో నియమించి, వినియోగదారుల సంఘాల సభ్యులను నియమించక పోవడం వల్ల వినియోగదారులకు ఎటువంటి న్యాయం జరగదని” ఆందోళన చెందారు. వినియోగదారుల సంఘాల సభ్యులు జిల్లా వ్యాప్తంగా ఉన్నందున, జిల్లాలో వినియోగదారులకు ఇబ్బందులు ఎదురైతే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావడానికి వినియోగదారుల సంఘాల సభ్యులు కృషి చేసేవారు, అయితే ప్రస్తుతం వినియోగదారుల సంఘాల సభ్యులను ధరల నియంత్రణ కమిటీ నుండి తొలగించడం అనేది చాలా బాధాకరమైన విషయం, అందువల్ల వినియోగదారులకు ఏదైనా సమస్యలు వచ్చినట్లయితే అధికారుల దృష్టికి తీసుకు వచ్చేందుకు అవకాశం లేకుండా పోయిందని పేర్కొన్నారు.

# ప్రతి విద్యార్థి పఠనా సామర్థ్యం పెంపొందించుకోవాలి

## చిన్ననాటి నుండి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాభూమి ,లేపాక్షి:

ప్రతి విద్యార్థి విద్యా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని లేపాక్షి శాఖ గ్రంథాలయాధికారి జయసింహరాజు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రమైన లేపాక్షిలో శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనపరచిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రంథాలయాధికారి



జయసింహరాజు మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల ప్రారంభం నుండి చదవడం ,రాయడం, మాట్లాడడం వంటి సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. అందులో ప్రధానంగా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థికి ఉందన్నారు. అందుకు గ్రంథాలయాలు విద్యార్థులకు మంచి మిత్రుని వలె సహకరిస్తాయని పేర్కొన్నారు. నేటి ఆధునిక సమాజంలో ప్రతి విద్యార్థి ఉన్నత చదువులను చదివి గొప్ప వ్యక్తిగా మారాల్సిన బాధ్యత మీ పైనే ఉందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, నేటి సమాజంలో ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 17మంది విద్యార్థులకు గ్రంథాలయాధికారి జయసింహరాజు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, ఈశ్వరమ్మ ,సరస్వతమ్మ, పాటకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అవగాహన లేని ఆరోపణలు మానండి

## -చిలమత్తూరులో కౌన్సిలర్లను గెలిపించడమేంటి. మా ప్రాంతంపై మీకు అవగాహన ఉందా.

## -లేపాక్షి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సదరుద్దీన్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు రవి.

ప్రజా భూమి, లేపాక్షి:



కాంగ్రెస్ పార్టీ ఒక వ్యవస్థ. ఆ వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దాన్ని వదిలి జెండా మోసిన కార్యకర్తలపైనే అవగాహన లేని ఆరోపణలు చేయడం మానాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇమ్దాదుల్లా ఖాన్, డిసిసి అధ్యక్షులు ఇనయతుల్లాకు లేపాక్షి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పఠాన్ సద్రుల్లా ఖాన్, కాంగ్రెస్ నాయకులు రవి హితవు పలికారు . బుధవారం మండల కేంద్రమైన లేపాక్షిలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో డిసిసి అధ్యక్షుడి వ్యవహార శైలిని మార్చుకోవాలని హితవు పలికామన్నారు. అయితే మా మాటలను వక్రీకరిస్తూ నిరంతరం పార్టీ కోసం పనిచేస్తున్న మా పైనే బురదజల్లే ప్రయత్నాన్ని డిసిసి అధ్యక్షులు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కదిరి పట్టణానికి సంబంధించిన ఇమ్దాదుల్లా ఖాన్ తమను నోటికి వచ్చినట్లు దూషించడం మంచిది కాదన్నారు. ఈ ప్రాంతంపై ఇమ్దాదుల్లా ఖాన్ కు పూర్తి అవగాహన లేదన్నారు. హిందూపురం నియోజకవర్గంలో చిలమత్తూరు మండల కేంద్రంలో కదిరి నుండి తన మనుషులను తీసుకువచ్చి కౌన్సిలర్లుగా గెలిపించుకొంటానని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాము ఏ ప్రాంతానికి చెందినవారన్న విషయం కూడా అతనికి అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. డిసిసి అధ్యక్షులు 2014లో హిందూపురం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి మాయమైపోయారన్నారు ఆ తర్వాత 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేశామన్నారు. నాయకత్వం కోసమే స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న డిసిసి అధ్యక్షుడిని తొలగించే వరకు తాము పోరాటం చేస్తామన్నారు. అవసరమైతే పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మను కలుస్తామన్నారు. పార్టీకి సహకరించే వ్యక్తికి పదవులను ఇవ్వాలన్నది తమ ఉద్దేశ్యం అన్నారు. ఇప్పటికైనా డీసీసీ అధ్యక్షులు తమ పదవి నుండి స్వచ్ఛందంగా తొలగిపోవాలని వారు సూచించారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిష్టానం దగ్గరకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.

# తాత్కాలిక చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బలరామిరెడ్డి

## - శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్, ఉద్యోగులు, పలువురు కౌన్సిలర్లు





ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం మున్సిపల్ తాత్కాలిక చైర్మన్ గా బలరామిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

గతంలో హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్న ఇంద్రజ గత ఆగస్టు నెలలో తన పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. అప్పటి నుంచి మున్సిపల్ చైర్మన్ పదవి ఖాళీగా ఉంది. ఎన్నికల సంఘం త్వరలో మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ ఇస్తుందని అధికారంలో ఉన్న టిడిపి క్యాంపు రాజకీయాలను సైతం చేపట్టింది. అయితే నోటిఫికేషన్ వెలువడ లేదు. ఎవరూ ఊహించని విధంగా మున్సిపల్ ఉన్నతాధికారులు వైస్ చైర్మన్ – 2 బాధ్యతలు నిర్వహిస్తున్న బలరామిరెడ్డిని తాత్కాలిక చైర్మన్ గా నియమిస్తూ గత వారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని బలరామిరెడ్డికి మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు వివరించారు. బుధవారం మున్సిపల్ తాత్కాలిక చైర్మన్ గా బలరామిరెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయానికి కుటుంబ సమేతంగా వచ్చిన బలరామిరెడ్డికి మున్సిపల్ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బాధ్యతలను స్వీకరించిన అనంతరం మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, ఇంచార్జ్ మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలసుబ్రమణ్యం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మున్సిపల్ అధికారులు, పలువురు కౌన్సిలర్లు బలరామిరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు వైసిపి నేతలు నవీన్ నిశ్చల్ , కొండూరు వేణుగోపాల్ రెడ్డి, ఇతర నాయకులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### నిత్యం అందుబాటులో ఉంటా- తాత్కాలిక మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి

ప్రభుత్వం, మున్సిపల్ ఉన్నతాధికారులు తనను తాత్కాలిక మున్సిపల్ చైర్మన్ గా నియమించడంపై బలరామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తాను మున్సిపల్ కార్యాలయంలో నిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలు వారు ఎదుర్కొనే సమస్యలను తన దృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. మున్సిపల్ అధికారులను, తోటి కౌన్సిలర్లను సమన్వయం చేసుకుని పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. గత మూడు నెలల నుంచి కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరగకపోవడంతో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు ఆగిపోయాయని, త్వరలో కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలపై సమావేశంలో చర్చించి వివిధ వార్డుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు.

# వైకాపా కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివ ఎంపిక

## -అభినందించిన వేణురెడ్డి, వైసిపి నాయకులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



వైకాపా కురుబ విభాగం రాష్ట్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా హిందూపురంకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్ శివను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక వైకాపా కార్యాలయంలో వేణురెడ్డి ఆధ్వర్యంలో శివను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనపై ఎంతో నమ్మకం ఉంచి, తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ అవకాశం క ల్పించిన పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డికి, సహకరించిన జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, నియోజక వర్గ ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మారుతీ రెడ్డి, షాజియా, మల్లికార్జున, వైసిపి నాయకులు రాము, పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శోభారాణికి వృక్ష శాస్త్రంలో డాక్టరేట్ రావడం విధితమే. ఉపాధ్యాయురాలు శోభా రాణి కి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి నాగరాజు ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయులు తాము చదువుకున్న చదువుతోనే సరిపెట్టు కోకుండా ఉన్నత చదువులు చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు శోభారాణిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా నవంబర్ నెలలో పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు రాజేశ్వరిని కూడా ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వరయ్య లతోపాటు పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 57వ జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు



ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయము నందు బుధవారం వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమంలో భాగంగా వ్యాసరచన వకృత్వ పరుగు పోటీలను నిర్వహించి విజేతలకు గ్రంథాలయ ప్రధాన అధికారి జయరాములు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి, పవన్, వినీత్, సౌభాగ్యవతి తదితరులు పాల్గొనడం జరిగింది.

# గృహ నిర్మాణ లబ్ధిదారులకు బకాయిలు అందజేత




ప్రజాభూమి, రాప్తాడు

గత ప్రభుత్వంలో పి ఎమ్ ఆర్ వై కింద గృహాలు నిర్మించిన లబ్ధిదారులకు ఎన్ ఆర్ జి ఎస్ గ్రాంట్ ద్వారా ఒక్కో లబ్ధిదారులకి 27 వేల రూపాయల బకాయిలు మంజూరయ్యాయని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు నగదు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందించారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లావణ్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప భక్తులకు ఆర్థిక సాయం

ప్రజాభూమి, రాప్తాడు

రాప్తాడు పండమేటి వేంకటరమణ స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమానికి ప్రసన్నాయపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పంజగల శ్రీనివాసులు రూ. 20 వేలు విరాళంగా ఇచ్చారు. అన్నదాన దాతల కుటుంబ సభ్యులకు మణికంఠ స్వామి ఆశీసులు వుండాలని ఆలయ అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు కోరారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677

# పేద విద్యార్థి ఫీజుకి వాసుపల్లి రూ. 5000 ఆర్థిక సాయం

ప్రజా భూమి గాజువాక



విద్యార్థిని రానివ్వని పాఠశాల యాజమాన్యంతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి తిరిగి బడికి వెళ్లేలా వాసుపల్లి చేసిన కృషి పట్ల కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులుఓ కార్పొరేట్ పాఠశాల ఫీజు కట్టే స్తోమత లేని ఓ మధ్యతరగతి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి ఆదుకున్నారు. పది రోజులుగా ఫీజు కట్టలేదని స్కూల్ కి ప్రవేశమివ్వని పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. 39 వ వార్డు కోట వీధి కి చెందిన షేక్ కరిష్మా కుమారుడు షేక్ రెహన్ భాష నాలుగో తరగతి నారాయణ స్కూల్ అక్కయపాలెంలో చదువుతున్నాడు. ఫీజు కట్టలేని పరిస్థితుల్లో వాసుపల్లి వద్దకు వచ్చి సమస్య చెప్పి వేడుకున్నారు. స్పందించిన వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 ఆర్థిక సాయం అందించి తిరిగి పాఠశాలలో విద్యను అభ్యసించేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని, ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు. ఆశయంతోనే తాను నడుపుతున్న విద్యాలయాల్లో పేదలకు ఫీజుల్లో రాయితీతో పాటు ఉచిత విద్యను కూడా అందించే విద్యార్థులు తమ వద్ద ఉన్నారని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన అమ్మవడి చదువు మధ్యలో ఆపేసే పేద విద్యార్థులను కూడా మళ్లీ పాఠశాలలకు వెళ్లే విధంగా మలిచిందని వాసుపల్లి గుర్తు చేశారు. కార్పొరేటర్ స్థాయిలో విద్య, వైద్యం పేదలకు అందించే ఏకైక నాయకులు దివంగత రాజశేఖరరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. తాను చేసే సేవా కార్యక్రమంలో విద్యాదానం ఎంతో సంతృప్తిని ఇస్తుందని వాసుపల్లి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 వార్డు అధ్యక్షులు సర్వేశ్వర్ రెడ్డి వేణు, దసమంతులు మాణిక్యాలరావు,
రామరాజు, వాసు , తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 ఫిర్యాదులు

ప్రజా భూమి గాజువాక

ప్రతి సోమవారం జరిగే జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆధార్ కార్డు తప్పనిసరి ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేసిన: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



ప్రజా భూమి గాజువాకః-

తలసేమియా బాధితులు కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకి, నగర కమీషనర్ శంఖ బ్రత బాగ్చీకి ఏపీడబ్ల్యూజేఫ్ గాజువాక యూనిట్ తరపున సత్కరించడం జరిగింది.

# దివ్యాంగుల టోర్నమెంట్ గోడ పత్రికను ఆవిష్కరించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ వైజాగ్ సిటీ

ప్రజా భూమి గాజువాక



ఉరుకూటి చైతన్య మరియు టోర్నమెంట్ నిర్వాహకులు ఆధ్వర్యంలో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ డెవలప్మెంట్ అసోసియేషన్ తొలిసారిగా డిసెంబర్ 8 నుండి 11వ తేదీ వరకు హిందుస్థాన్ జింక్ క్రికెట్ మైదానంలో దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని పది జిల్లాల నుండి పది టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంకర్ బ్రత బగ్చి చేతుల మీదుగా టోర్నమెంట్ పోస్టర్ ని ఆవిష్కరించారు, అనంతరం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి సారిగా జరుగుతున్న దివ్యంగుల టోర్నమెంట్ లో పోలీస్ డిపార్ట్మెంట్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ నిర్వహణకు సపోర్ట్ గా నిలిచిన ఊరుకూటీ చైతన్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరుకూటి చైతన్య (సోషల్ ఆక్టివిటీస్,( ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్) విశాఖ విజయనగరం శ్రీకాకుళం జిల్లాల హ్యూమన్ రైట్స్ప్రెసిడెంట్ద్ది ప్రసాద్ యాదవ్( ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్) సోషల్ మీడియా , దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మణికంఠ, హేమ సుందర్, వరప్రసాద్, అజయ్, బలరామకృష్ణ,షేక్ హుస్సేన్,పాల్గొన్నారు.

# ఆయుధ కర్మాగారంతో యువతకు ఉద్యోగ అవకాశాలు మెండు.

ప్రజా భూమి, బుట్టాయగూడెం.



జీలుగుమిల్లి మండలంలో ఆయుధ కర్మాగారం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయని తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు కేరం వెంకటేశ్వరరావు అన్నారు. బుట్టాయిగూడెం లోని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఒక సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి,యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టు పోలవరం నియోజకవర్గం, జీలుగుమిల్లి మండలంలో ఆయుధ కర్మాగారం ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉన్న 5000 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే వీలుందని చెప్పారు. ప్రతిపక్షాలు విమర్శిస్తున్నట్లు అటెండర్లు, వాచ్మెన్ పోస్టులు కాకుండా విద్యార్హతకు తగిన ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు. 2000 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న ఆయుధ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ఈ ప్రాంతంలోని వారికే ఇచ్చే అవకాశం ఉందని అన్నారు. కర్మాగారం నిర్మాణం వలన భూములు, ఇల్లు కోల్పోయే ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం ద్వారా పోలవరం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందటానికి అవకాశం చెందుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడిశా ముత్యాలరావు, చోడెం అర్జున్, చోడెం ప్రసాద్, దెయ్యాల కృష్ణమోహన్, మడకం కన్నపరాజు, పైదా వసంతరావు, బచ్చుల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాదాత జమీందార్ కుటుంబాన్ని పరామర్శించిన తపన చౌదరి

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట మండలం జీలకర్ర గూడెం గ్రామ జమిందర్ కీర్తిశేషులు శ్రీ రాజారాఘవ రాజు సుబ్బరాజు సతీమణి సత్యవతమ్మ ఇటీవల మృతి చెందారు. సత్యవతమ్మ చిత్రపటానికి పుష్పాం జలి సమర్పించి వారి కుమారులను పరామర్శిం చడమైనది. వారి పవిత్ర ఆత్మకు సద్గతులు కలగాలని వారి కుటుంబ సభ్యులకు తపనా చౌదరి ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ ఒంటెద్దు ఏసు వరప్రసాద్ స్థానిక బిజెపి నాయకులు తదితర పాల్గొన్నారు.

# ఖరీఫ్ లో పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు లోబడి మద్దతు ధర పొందాలి

## కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఖరీఫ్ 2024-25 రైతులు పండిచిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తులకు అమ్ముకొని మోసపోకుండా నాణ్యత ప్రమాణాలకు లోబడి వున్నా ధాన్యమునకు కనీస మద్దతు ధర పొందాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో కోరారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారు కాకినాడ జిల్లాలో 277 ధాన్యము కొనుగోలు కేంద్రాలను రైతు సేవ కేంద్రాలలో ఏర్పటు చేయటం జరిగినది. ప్రభుత్వం వారు సాధరణ రకము ధాన్యమునకు కనీస మద్దతు ధర క్వింటాలకు రూ2,300 రూపాయలు, గ్రేడ్-ఎ రకమునకు క్వింటాలకు రూ 2,320 రూపా యలు నిర్ణయించినారు. ధాన్యము సేకరణకు అవసర మగు గోను సంచులను, హమలీలను, రవాణా వాహనములను ప్రభుత్వం వారి చే ఏర్పాటు చేయుబడును. ఒకవేళ రైతు ఏ ం ా ్ర ట ం చేసుకున్నట్లుతే వాటి సొమ్మును ప్రభు త్వం నేరు గా రైతు ఖాతా లలో జమ చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.ఖరీఫ్ 2024-25 సంబందించి ఇప్పటివరకు 8,064 టన్నుల ధాన్యమును 1003 రైతుల వద్ద నుండి సేకరించ టమైనది. అందుకు గాను రైతులకు 16.22 కోట్లల రూపాయలను కొనుగోలు చేసిన 24 గంటలలో నేరుగా రైతుల ఖాతాలలో ధాన్యము సొమ్ము జమ చేయబడినది. రైతులు ప్రోకుర్మేంట్ షెడ్యూలింగ్ కొరకు రైతు సేవ కేంద్రములకు వెళ్ళవలిసిన అవసరము లేకుండా వాట్సాప్ ద్వార షెడ్యూలింగ్ చేసుకొనే వెసులుబాటు కల్పించటమైనది. 7337359375 నెంబర్ కు వాట్సాప్ సందేశం పంపి ఆధార్ నెంబర్ తో ప్రోకుర్మేంట్ షెడ్యూలింగ్ చేసుకోనవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. మద్దతు ధర కన్నా తక్కువ ధరకు ధాన్యము విక్రయించవలసిన అవసరము లేదు. రైతులు ధాన్యము మద్దతు ధరలో ఏ విధమైన సమస్యలు వచ్చిన జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ 8886903611 నెంబర్ కు ఫోన్ కాల్స్ ద్వార లేదా వాట్సాప్ ద్వార ఫిర్యాదు చేయవచ్చును. స%శీ%భందిత రైతు సేవ కేంద్రాలను, మండల వ్యవసాయ అధికారిని లేదా మండల రెవెన్యూ అధికారి వారిని సంప్రదించవచ్చునని కాకినాడ జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్ కు సన్మానం

## - టిడిపి మండల కన్వీనర్. రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని తెలుగు దేశం పార్టీ మండల కార్యాలయంలో మేదర రవికుమార్ కు గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి లభించడంతో వేంపల్లి టిడిపి మండల కన్వీనర్ ఎస్.రామ మునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ మహమ్మద్ షబ్బీర్, మరియు డీలర్ల ఆధ్వర్యంలో మేదర రవి కుమార్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామముని రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ లు మాట్లాడుతూ పార్టీ కోసం ఎవరైతే కష్టపడి పని చేస్తారో వారందరికీ రాబోయే రోజులలో మంచి పదవులు లభిస్తాయని చెప్పడం జరిగింది. అంతే కాకుండా టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పని చేసి అన్ని గ్రామాల్లో సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని వారు కోరారు. టిడిపి సభ్యత్వం ఉన్న వారికి టిడిపి పార్టీ రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. ఆ కుటుంబానికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తుందని తెలిపారు. కనుక ప్రతి కార్యకర్త సభ్యత్వం పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు పసుపులేటి వీరభద్ర, టిడిపి మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, షేక్ మహమ్మద్, నాగిరెడ్డి, ఈశ్వరయ్య, పీరాసాహెబ్, జబీబుల్లా, హరి జగదీష్, బాబా, వెల్డింగ్ భాష తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# విశాఖ కేంద్ర కారాగారం లోపలికి గంజాయిని తీసుకు వెళ్తున్న జైలు ఆసుపత్రి ఫార్మసిస్ట్

ప్రజా భూమి ప్రతినిధి విశాఖపట్నం



విశాఖ కేంద్ర కారాగారం లోపలకి గంజాయిని తీసుకువెళ్తున్న జైలు ఆస్పత్రి ఫార్మసిస్టును ఆరిలోవ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో కడియం శ్రీనివాసరావు ఫార్మసిస్టుగా పనిచేస్తున్నారు. డిప్యూటేషన్పై విశాఖ కేంద్ర కారాగారంలోని ఆస్పత్రికి వచ్చారు. రిమాండ్ ఖైదీ గుర్రాల సాయి చికిత్స కోసం జైలు ఆస్పత్రికి వచ్చినప్పుడు శ్రీనివాసరావుతో పరిచయం ఏర్పడింది. ఇంటి నుంచి డ్యూటీకి వచ్చేటప్పుడు తన సోదరుడు గంజాయి ఇస్తాడని, దాన్ని తీసుకొచ్చి తనకు అందజేస్తే డబ్బులు ఇస్తానని ఆశచూపాడు. అప్పటి నుంచి శ్రీనివాసరావు డ్యూటీకి వచ్చే సమయంలో తన లంచ్ బాక్స్లో గంజాయి తీసుకొచ్చి సాయికి ఇస్తున్నాడు. జైలు ప్రధాన ద్వారం వద్ద అధికారులు నిర్వహించిన ర్యాండమ్ తనిఖీలో శ్రీనివాసరావు లంచ్ బాక్స్లో 95 గ్రాముల గంజాయిని గుర్తించారు. దీంతో శ్రీనివాసరావును అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు

# గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ రవి ని సన్మానించిన టిడిపి నాయకులు

## - టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



కష్టపడి పనిచేసే వారికి టిడిపి పార్టీ ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఇస్తుందని టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి. జయ రామిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా వేంపల్లె కు చెందిన మేదర రవికుమార్ ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని తన కార్యాలయంలో డైరెక్టర్ మేదర రవికుమార్ ను వారు ఘనంగా సన్మానించారు. బీటెక్ రవి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని జయరామిరెడ్డి సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి బీటెక్ రవి, తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని జయరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఆర్ వి రమేష్ భాస్కర్ రెడ్డి, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి , ఆదిత్యా రెడ్డి, చిన్న ఓబుళరెడ్డి, పాములూరు చంటి, వెంకటేష్, హరికుమార్ రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట దేవరపల్లి నిర్మాణ దశలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ హైవేలో టీ నర్సాపురం వద్ద ఎగ్జిట్ ఇవ్వాలి

**నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కర్నె దివ్య కు వినతి పత్రం అందజేసినసామాజిక కార్యకర్త సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత యస్ డి నా సర్ పాషా .**

ప్రజాభూమి,టి.నరసాపురం.



సూర్యాపేట దేవరపల్లి నిర్మాణ దశలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ హైవేలో టీ నర్సాపురం వద్ద ఎగ్జిట్ ఇవ్వాలనీ కోరుతూ బుధవారం నాడు ఖమ్మంలో నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కర్నె దివ్య గారికి ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు టి నర్సాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త సేవారత్న జాతీయ అవార్డు గ్రహీత యస్ డి నా సర్ పాషా విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారిలో టీ నర్సాపురం వద్ద ఎగ్జిట్ ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ఈ జాతీయ రహదారి నిర్మాణం కోసం టీ నర్సాపురం మండల ప్రజలు ఎంతో విలువైన తమ పచ్చని పొలాలను తోటలను కూడా త్యాగం చేశారన్నారు. టీ నర్సాపురం మండలానికి చెందిన అనేకమంది యువతి యువకులు పలు కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో వివిధ ఉద్యోగాల రీత్యా నివసిస్తున్నారనీ దాంతో ఈ మండలం నుండి హైదరాబాద్ కి వాహనాల రాకపోకలు ఎక్కువగానే ఉంటాయన్నారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలను, త్యాగాలను గుర్తించి మండల కేంద్రం టీ నర్సాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే లో ఎగ్జిట్ ఇచ్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ గారిని విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉరు కొండ శ్రీనివాస్, మిట్టకోలు లక్షణాద్రి, ఎండి అహ్మద్, ఎండి ఫిరోజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి జిసిసి ద్వారా చేయూత

## జిసిసి డైరెక్టర్ మడకం కన్నపరాజు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి అవసరమైన చేయూత ఇస్తామని జిసిసి డైరెక్టర్ మడకం కన్నపు రాజు అన్నారు. మండలం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో కన్నపరాజు మాట్లాడుతూ గిరిజన కో - ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా తనకు పదవి రావడానికి కారకులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన పదవికి శక్తి వంచన లేకుండా కృషిచేసి, గిరిజనులను అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈ పదవి రావడానికి కృషి చేసిన కూటమి నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# రక్తం అడగగానే స్వాములు అన్న మాట మర్చిపోయారు

## రక్తం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు

ప్రజాభూమి, కామవరపుకోట

మానవసేవే మాధవ సేవ అంటారు. అటువంటి సూక్తిని ఆదర్శంగా తీసుకుని నీరసంతో ఉన్న ఒక మనిషికి రక్తం అందించి తమలో ఉన్న మానవత్వాన్ని చాటి చెప్పారు. మాలాధారణ చేసి దీక్ష చేపట్టిన కామవరపుకోటకు చెందిన వెలుగు గణేష్ అనే వారు అయ్యప్ప స్వామి మాల, నల్లమోతుల కిట్టు అనే వారు భవాని మాలా ధరించారు. కామవరపుకోటకు చెందిన పామర్తి పండు తన భార్యను జంగారెడ్డిగూడెంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చగా నీరసంగా ఉండటంతో బ్లడ్ ఎక్కించాలని వైద్యులు సూచించారు. విషయాన్ని సహాయ పౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధుకి తెలియజేయగా వెనువెంటనే వీరభద్ర స్వామి వారి ఆలయంలో బిక్షలు స్వీకరిస్తున్న సమయంలో మధు ప్రకటించగా వెనువెంటనే గణేష్, కిట్టులు జంగారెడ్డిగూడెం వెళ్లి రక్తం అందజేసి తమలో ఉన్న మానవత్వాన్ని చాటి చెప్పారు. వెంటనే స్పందించి మానవసేవే మాధవ సేవ గా భావించి రక్తం అందజేసిన రక్తదాతలు గణేష్ స్వామి, కిట్టు భవానిలకు స్వాములు, గురు స్వాములు, భవానీలు, అన్నదాన కమిటీ సభ్యులు, సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు వారిరువురికి అభినందనలు తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన భక్తి అని కొనియాడారు.





# పిజిఆర్ఎస్ యాప్లలో పిర్యాదు వివరాలు పొందవచ్చు
## గ్రీవెన్స్‌కి ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలి జిల్లా ఎస్పీ- కిషోర్

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ప్రతి సోమ వారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపిఎస్ నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి ఆధార కార్డు తప్పనిసరిగా తీసుకు రావాలని ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం లేదా ఎప్పుడైనా జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదులు - పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదు దారులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు తీసుకురావాలని ఒక ప్రకటనలో తెలిపిన జిల్లా ఎస్పీ కోరారు.కావున జిల్లా ప్రజలు ఈ విషయం గమనించి సహాకరించలని జిల్లా ఎస్పీ తెలియ చేశారు.పిర్యాధిదారులు ఎక్కడ నుంచి అయ్యిన పి.జి.ఆర్.ఎస్ యాప్ లో వారి యొక్క పిర్యాదు యొక్క వివరాలు దాని స్టేటస్ వివరాలు పొందవచ్చును అని జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటన ద్వారా తెలియ చేశారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా తెల్లని దుర్గారావు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం సిపిఎం మండల కార్యదర్శిగా తెల్లం దుర్గారావు అని ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. జగన్నాధపురం గ్రామంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ (మార్క్ లిస్ట్) 8వ మండల మహాసభలు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.గత మూడు సంవత్సరాలగా చేసిన ఉద్యమాలు సేవలు మరియు సంఘాల వారిగా పనితీరుపై శాఖ కార్యదర్శి తో పార్టీ నాయకులు చర్చించారు. రామన్న రోజుల్లో ఇటువంటి కార్యచరణ తీసుకునేటువంటి ఉద్యమాలు చేయాలన్న విషయాలపై చర్చించారు. ఎనిమిదో మహాసభ లో నూతన మండల కమిటీలో 12 మంది నూతన కార్యదర్శిగా తెల్లం దుర్గారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన మండల కమిటీ సభ్యులు సీతారామయ్య ,చిట్టి బొమ్మల కొండలరావు , కారం నాగదుర్గ ,కల్లూరి దావీదు ,తోడం గంగులు, గుండి గంగరాజు, కారం బోడెమ్మ, తెల్లం శంకరుడు, గుజ్జ నాగేంద్ర , సోయం కన్నమ్మ, రాజమండ్రి ధాన్యాలు ఎన్నుకోవడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

# పోలవరం నిర్వాసితుల పరిహారం, పునరావాసం కల్పించాలి..
## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తెల్లం రామకృష్ణ..

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన పరిహారం, పునరావాసం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తెల్లం రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం మండలం,ఇటుకలకోటలో అమరజీవి రుద్రరాజు సత్యనారాయణ (ఆర్ ఎస్ ) నగర్ లో సిపిఎం 5వ మండల మహాసభ నిర్వహించారు. ఈ మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకుడు గోకూరి నాగేశ్వరావు ఆవిష్కరణ చేశారు. అనంతరం మండల మహాసభకు బొరగం భూ చంద్రరావు, పి లక్ష్మి కుమారి లు అధ్యక్షవర్గంగా వ్యవహారించారు. ఈ మహాసభలను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో బీజేపీ మూడోసారి ఎన్నికై ఒకే దేశం ఒకే ఎన్నిక జమిలి పేరుతో ప్రజాస్వామ్యంకు ముప్పు తెస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన జమిలి ఎన్నికలకు రాష్ట్రంలో అధికారం, ప్రతిపక్షం ఆమోదం తెలపడం బాధాకరం అన్నారు. జమిలి ఎన్నికలతో వివిధ రాష్ట్రాలలో ఉన్న ప్రాంతీయ పార్టీల ప్రభావం, అధికారం కోల్పోయే ప్రమాదం ఉందని, తక్షణమే జమిలి ఎన్నికలను ఆపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ భవిష్యత్తు గ్యారంటీ పథకాల అమలుపై ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదని అన్నారు. అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల హామీలు అమలుకు నిధులను బడ్జెట్ లో కేటాయించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ భూ పంపిణి చేయకుండా అసెంబ్లీలో భూఆక్రమణ దారులను నిలువరించేందుకు చట్టం చేయడం దుర్మార్గం అన్నారు. ఆదివాసీలు, దళితులు పేదల అధీనంలో సాగు, ఇల్లు వేసుకొని నివాసాలు ఉన్న వారిని ఆక్రమణ దారులుగా చూడటం సరైంది కాదన్నారు. న్యాయంగా ఆదివాసీలకు, దళితులకు చెందాల్సిన భూములను అక్రమంగా సాగు చేస్తున్న వారిని రక్షించేలా ఈ చట్టం ఉందని ఏద్దేవా చేశారు. ప్రభుత్వం దళిత గిరిజనులకు ఉచిత విద్యుత్ సబ్సిడీ పథకంకు స్మార్ట్ మీటర్లు రూపంలో పేదలపై భారం మోపుతుందని అన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచనని,నాణ్యమైన కరెంట్ ఇస్తానని ప్రకటించిన కూటమి ప్రభుత్వం అనేక రూపల్లో విద్యుత్ చార్జీలు పెంచడం సరైంది కాదని అన్నారు.రాష్ట్రంలో రోడ్లు పోయాల్సిన ప్రభుత్వం ఆ పనులు పూర్తి చేయకుండా అన్ని రోడ్లకు టోల్ వసూలు చేస్తామని ప్రకటించడం దుర్మార్గం అన్నారు. తక్షణమే రోడ్లకి టోల్ విధించే ప్రకటనను వెనక్కి తీసుకోవాలని అన్నారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి గుడెల్లి వెంకట్రావు ఈ మూడేళ్లలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భూ పోరాటాలు, నిర్వాసితుల పోరాటాలు, పలు కార్యక్రమాలను కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. ఈ మహాసభలో మండల నాయకులు తామ బాలరాజు, పి ప్రగతి, ఎస్ సాయికృష్ణ, కారం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

# జీవో నెంబర్ -3 పై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గొంతెత్తడం హర్షనీయం

ప్రజాభూమి, వేలేరుపాడు.

రాష్ట్ర శాసనసభ సమావేశాలలో గిరిజనులకు ఎంతో ప్రయోజనం కలిగించే జీవో నెంబర్ 3 పై పోలవరం ఎమ్మెల్యేచిర్రి బాలరాజు మాట్లాడటం హర్షణీయమని వేలేరుపాడు మండల గిరిజన సంక్షేమ పరిషత్ నాయకుడు బదం ప్రసాద్ అన్నారు. వేలేరుపాడులో గిరిజన సంక్షేమ పరిషత్ నాయకుడు కుడియం శివరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో గిరిజనులకు అనుకూలంగా జీవో నెంబర్ 3పై ఎమ్మెల్యే బాలరాజు గళం వినిపించడం చారిత్రాత్మక సంఘటన అన్నారు. 1986లో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గిరిజనుల కోసం ప్రత్యేకంగా జీవో నెంబర్ 3 ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ జీవో కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకే దక్కాయని అన్నారు. ఇటీవల సుప్రీం జీవో నెంబర్ 3 ను రద్దు చేయడం జరిగిందన్నారు. గిరిజనులకు ఎంతో ప్రయోజనం కలిగించే జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని కోరారు. ఈ సమావేశంలో వేలేరుపాడు మండల గిరిజన సంక్షేమ పరిషత్ నాయకులు పైదా రమేష్, మిరియాల శ్రీనివాసరావు, తెల్లం వినోద్ కుమార్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొని ప్రసంగించారు.




# గిరిజనుల తలరాతను మార్చే జీవో నెంబర్ 3 గురించి అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు



జీవో నెంబర్ 3 రద్దు చేయడం వల్ల గిరిజనుల మనుగడ వెనుకబడి పోతుందని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. శాసనసభ సమావేశంలో పోలవరం సమస్యలను ఎలుగెత్తి చాటారు జీవో నెంబర్ గురించి ప్రత్యేకంగా శాసనసభ్యులు దృష్టికి స్పీకర్ దృష్టికి తీసుకుని వెళ్లారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 3 ని అమలు చెయ్యాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులుకు అసెంబ్లీలో తెలియజేశారు. 2000 సంవత్సరం జీవో నెంబర్ 3 అమలు చేశారు, ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు ఉపాధ్యాయ నియామకాలు స్థానిక ఎస్టీలకు ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేశారు.ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సీకి నోటిఫికేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో డిమాండ్ చేశారు.స్థానిక ఆదివాసీల నిరుద్యోగులకు నూరు శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించి పూర్తి న్యాయం చెయ్యాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు.

# అభివృద్ధికి నిర్వచనం కూటమి ప్రభుత్వం
## - రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీబొర్రా నరేష్ కుమార్






ప్రజాభూమి, వి.ఆర్.పురం

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధికి నిర్వచనం కూటమి ప్రభుత్వం అని, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టిందనీ, గతనెలలో కూటమి ప్రభుత్వం పల్లెపండుగ అనే కార్యక్రమం ద్వారా మంజూరు అయిన పనులతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. విఆర్ పురం మండలంలో అభివృద్ధి అనే పదానికి నిర్వచనం చెప్పాలి అంటే ముమ్మాటికి అది మా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనే చెప్పాలనీ, మొన్న జరిగిన వరదల బీభత్సం అయితేనేమి రోడ్లు మరమ్మతులైతేనేమి, అన్నవరం బ్రిడ్జిపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి రెండు రోజుల క్రితమే రిటైర్డ్ సి ఈ లెవెల్ అధికారితో లెవలింగ్ ప్రాసెస్ చేపట్టినటువంటి ఘనత మా కూటమి ప్రభుత్వానికి చెందిందని తెలిపారు. ఈ గిరిజన ప్రాంత అభివృద్ధికి మా కూటమి ప్రభుత్వం ముందుంటుందని, విఆర్ పురం మండలంలో మంజూరైన నిధులు పంచాయితీల వారీగా చూసుకుంటే చిన్నమట్టపల్లి 2.73 కోట్లు, పెదమట్టపల్లి 5 కోట్లు, జీడిగుప్ప 0.54 కోట్లు, కుందులూరు1.48 కోట్లు,1.87 కోట్లు, రాజుపేట 0.76 కోట్లు, రేకపల్లి 7.9 కోట్లు, రామవరం 2.2 కోట్లు, శ్రీరామగిరి 1.31 కోట్లు, తుమ్మిలేరు 0.27 కోట్లు, వడ్డీగూడెం 2.14 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి అని ఆయన తెలిపారు. మంజూరైన నిధులలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, అన్నవరం వంతెన, గోకులం షెడ్లు తదితర అన్ని ఉన్నాయని పేర్కొన్నారు.

# వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి (సి ఐ టీ యు)
## - వాలంటీర్ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి,- పెండింగ్ వేతనాలు చెల్లించాలి.

ప్రజాభూమి, వి.ఆర్.పురం



రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్ లను గత ప్రభుత్వం తీసుకున్నదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్లను నిర్లక్ష్యం చేసిందని, వెంటనే వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలనీ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్. ఏపీ గ్రామ వార్డు వాలంటీర్స్ పొడియం జానీ అన్నారు. బుధవారం విఆర్ పురంలో జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సచివాలయం వాలంటీర్స్ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, సచివాలయం వాలంటీర్స్ ను విధుల్లో తీసుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్ లకు రూ.10,000/- వేతనం చెల్లించాలని అన్నారు. ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ నాలుగు నెలలూ పెండింగ్ వేతనం రూ.10,000/- చొప్పున రూ.40,000/- వెంటనే చెల్లించాలని అన్నారు. లేకుంటే సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్స్ సమస్యలు పరిష్కారించే వరకు పోరాడతామని హెచ్చరించారు. అనంతరం ఈ సదస్సుకి హాజరైన వాలంటీర్స్ విఆర్ పురం మండలానికి "ఏ.పి. గ్రామ వాలంటీర్స్ మండల కమిటీని ఎన్నుకున్నారు." అధ్యక్ష కార్యదర్శులుగా కథల జనార్ధన్ రెడ్డి. కుడియం వెంకటేష్ ఎన్నికయ్యారు. 7మందితో కార్యదర్శి వర్గము, 20మందితో మండల కమిటీ ఏర్పాటు చేసుకొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులలో న్యాయం పొందాలంటే సరైన సాక్ష్యాలు అందించాలి
## - సిఐడి విభాగం డిఎస్పి వై. శ్రీనివాసరావు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.





ఎస్సీ, ఎస్టీ కేసులలో న్యాయం పొందాలంటే న్యాయస్థానానికి సరైన సాక్షాలు అందించాలని రాజమహేంద్రవరం రీజియన్ సిఐడి డిఎస్పి వై.శ్రీనివాసరావు అన్నారు. కోట రామచంద్రపురం ఐటీడీఏ సమావేశ మందిరంలో రాష్ట్ర సిఐడి అడిషనల్ డీజీపీ రవిశంకర్ అయ్యన్నార్, ఐజిపి వినీత్ బ్రిజిలాల్, అస్మా పర్వీన్ ఉత్తర్వుల మేరకు రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ డిఎస్పీలు వై,శ్రీనివాసరావు, బి. నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు అత్యాచార నిరోధక చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఐటీడీఏ ఏపీవో పివీఎస్ నాయుడు, పోలవరం డిఎస్పి ఎం.వెంకటేశ్వరరావు, ఆదివాసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొడియం శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు, జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ కొవ్వాసి శ్రీనివాసరావు, జీలుగుమిల్లి సీఐ బి. వెంకటేశ్వరరావు, బుట్టాయిగూడెం ఎస్సై దుర్గా మహేశ్వర రావు, తదితరులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న నేరాలు, వాటి నుండి చట్టరీత్యా ఎలా రక్షణ లభిస్తుందో తెలుసుకోవడం కోసం ఈ అవగాహన సదస్సుఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో అరెస్టులు జరిగినప్పటికీ విచారణ సమయంలో సాక్ష్యం సరిగా చెప్పకపోవడం వల్ల కేసులలో శిక్షలు పడటం లేదని, బాధితులు, సాక్షులు న్యాయస్థానానికి వచ్చి సాక్ష్యం సరిగా చెప్పాలని సూచించారు. ప్రత్యేకంగా ఎస్టీలపై చట్టరీత్యా వారికి ఎలా రక్షణ లభిస్తుందో, ఎస్టిలకు ఉన్న హక్కులపై వివరించారు. ద్వారా ఆదివాసీలకు కలిగే ప్రయోజనాలు, అట్రాసిటీ చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆదివాసీలకు అవసరమైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై సిఐడి విభాగం అధికారులు మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో అవగాహన సదస్సును నిర్వహించడం అభినందనీయం అన్నారు. సదస్సు అనంతరం ఆన్లైన్ పరీక్ష నిర్వహించి అత్యధిక మార్కులు సాధించిన విజేతలకు రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం సిఐడి అధికారులు జ్ఞాపికలను అందించారు. సదస్సులో ప్రసంగించిన వక్తలను ఘనంగా సన్మానించారు. రాజమండ్రి సిఐడి విభాగం ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది,పెద్ద సంఖ్యలో ఆదివాసీలు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవు
## ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మి కాంతం

ప్రజా భూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడ్డ ఇరువురికి ప్రత్తిపాడు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కాటం భాను వారం రోజులు జైలు శిక్ష విధించారని ఎస్సై ఎస్.లక్ష్మీకాంతం మీడియాకి తెలిపారు.అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడ్డ మరో ముగ్గురికి ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు జరిమానా విధించారని ఆమె తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగే వారికి,మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారికి ఇది ఒక హెచ్చరిక అని,అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎస్.లక్ష్మి కాంతం తెలిపారు.

# దేశ ప్రతిష్టను పెంచే ఆయుధ కర్మాగార నిర్మాణాన్ని వ్యతిరేకించవద్దు
## మండల తెలుగుదేశం పార్టీ నాయకులు.



ప్రజాభూమి,టి.నరసాపురం.

దేశ ప్రతిష్టను పెంచే ఆయుధ కర్మాగారం పోలవరం నియోజక వర్గంలో నిర్మించడం మెట్ట ప్రాంతానికి ఎంతో శుభసూచకమని దీనివలన యువతకు ఉద్యోగాలు వస్తాయని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారావు గౌడ్ అన్నారు ఫ్యాక్టరీ నిర్మాణం పై మద్దతు తెలుపుతూ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు రాష్ట్ర కార్యదర్శులు అయిన జయవరపు శ్రీరామమూర్తి శీలం వెంకటే శ్వరరావు మాట్లాడుతూ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎంపీ పొట్ట మహేష్ కుమార్ ముఖ్యంగా పోలవరం నియోజకవర్గం లాంటి వెనుకబడిన ప్రాంతంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఎంపీ పనిచేస్తున్నారు అని దీనిలో భాగంగా ఆయుధ కర్మాగారం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎంపీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ప్రాజెక్టు ఏర్పాటు చేయడం వలన మూడు వేల మంది వరకు యువతకు ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటుందని 2000 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో చేపడుతున్న చేపడుతున్న ఈ ఫ్యాక్టరీ నిర్మాణంలో దాదాపు 1000 కోట్ల రూపాయల వరకు వరకు పనులకు ఈ ప్రాంతం చెందిన వారికి కాంట్రాక్టు ఇచ్చే అవకాశం ఉంటుందని భూములు గృహాలు కోల్పోయే గిరిజనులకు తగిన న్యాయం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తారని గత ప్రభుత్వంలో నిర్వాసితులకు జరిగిన అన్యాయం ఈ ఫ్యాక్టరీ నిర్మాణంలో భూములు ఇచ్చేవారికి తగిన న్యాయం జరుగుతుందని అన్నారు అన్ని రాజకీయ పార్టీలు ప్రజలు స్వచ్ఛందంగా ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు బొంతు సత్యనారాయణ పెద్దిన సత్యనారాయణ పెద్దిన చంద్రశేఖర్ కొల్లి రమేష్ కొల్లి మురళి కొండపల్లి రవి అద్దంకి జగ్గారావు సందెపూడి సాయి గంధం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు.
## వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

ఈనెల 14వ తేదీ నుండి నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా ముగిసాయని స్థానిక శాఖా గ్రంథాలయాధికారిణి ఎస్ రామలక్ష్మి తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం మండల డిప్యూటీ తహసీల్దార్ పాయం రమేష్, మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.నరేంద్ర రాయ్ ముఖ్య అతిథులుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు ఒక పిరియడ్ గ్రంథాలయంలో పుస్తక పఠనం పై ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతికను ఉపయోగించుకుని పలు గ్రంథాలను డిజిటలైజేషన్ చేశారని తెలిపారు. తద్వారా కావలసిన సమాచారాన్ని కంప్యూటర్ ద్వారా వేగంగా పొందవచ్చు అని కూడా చెప్పారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంధాలయంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తెల్లం వారి గూడెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, బూసరాజు పల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, కళాశాల, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తదితర పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ, చదువరుల సంఘం సభ్యులు, పాల్గొన్నారు.



# పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలి

## తహసీల్దార్ సత్యనారాయణ



ప్రజాభూమి, గొల్లప్రోలు

పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరు అలవాటుగా మార్చుకోవాలని గొల్లప్రోలు తహసీల్దార్ కె వి వి సత్యనారాయణ సూచించారు. గొలప్రోలు లోని మలిరెడ్డి సరస్వతి మెమోరియల్ శాఖా గ్రంథా లయంలో బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభను నిర్వహించారు. ఈ సభకు డాక్టర్ ఎం వి ఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ రెడ్ల శేషగిరి రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తహసీల్దార్ సత్యనారాయణ విచ్చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల విజ్ఞానం పెంపొందడమే కాకుండా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం వి ఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సభ్యులు కుర్ర నారాయణరావు, మలిరెడ్డి సత్యనారాయణ, స్వచ్ఛ గొల్లప్రోలు సభ్యులు కొమ్ము సత్యనారాయణ, మలిరెడ్డి నారాయణరావు, చల్లా ఉమారాజ మంగతాయారు, కొశి రెడ్డి త్రిమూర్తులు, పెద్దిరెడ్ల వెంకటరాజు, కర్రి కొండలరావు, మలిరెడ్డి సుభద్ర, మొగలి సుభద్ర పలువురు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# జ్ఞాన సముపార్జనకు సోపానాలు గ్రంథాలయాలు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో గ్రంధాలయాలు జ్ఞాన సంపాదనకు సోపానాలని పిఠాపురం ఉప విద్యాశాఖ అధికారి ఇ.ప్రభాకర్ శర్మ తెలిపారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని,విద్యార్థులు బాల్యం నుంచే గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పటనం అలవాటు చేసుకుని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని తెలిపారు.పాఠశాలలో తరగతి పుస్తకాలు మాత్రమే ఉంటాయని,గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని,ప్రతి విద్యార్థి కనీసం రోజులో ఒక గంట అయినా గ్రంథాలయానికి వెళ్లి పుస్తక పటనం చేయడం ద్వారా భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించడానికి అవకాశాలు ఉన్నాయని,కావున విద్యార్థులంతా గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.అనంతరం ఈనెల 14 నుండి శాఖా గ్రంధాలయం పిఠాపురంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలయిన విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.చివరిగా శాఖ గ్రంథాలయ అధికారి ఆర్.వెంకట రాము వందన సమర్పణ చేసి గ్రంథాలయ వారోత్సవాలను ముగించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.ఎస్.ఆర్.కె.మూర్తి సూర్యరాయ విద్యనంద గ్రంథాలయం కార్యదర్శి కొండేపూడి శంకర్రావు,బి.ఎమ్.ఆర్ బాలికోన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వి.సత్యప్రియపాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రా శబరిమలై లో మహా అన్నదానం

## స్వామిని దర్శించుకున్న రాజమండ్రి మాజీ మేయర్: ఆదిరెడ్డి వీరరాఘవమ్మ



ప్రజాభూమి శంఖవరం :

శంఖవరం మండలంలోని సిద్ధి పుణ్యక్షేత్రంలో గల ఆంధ్రా శబరిమలైలో భక్తులకు ఆలయ చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి అన్న ప్రసాదం అందించారు. అయ్యప్ప మాలదారులు తో పాటు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం వద్ద సందడి నెలకొంది. భక్తులచే శ్రీనివాసరావు గురుస్వామి అయ్యప్ప స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు గురుస్వామి మాట్లాడుతూ 18 కొండల్లో వెలసిన ఆంధ్రా శబరిమలైకు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు తరలివచ్చిస్వామిని దర్శించుకుంటున్నారని, అయ్యప్ప దీక్ష ముగించుకున్న భక్తులు ఇక్కడకు వచ్చి ఇరుముడులు సమర్పించుకోవచ్చని,ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి రోజున భక్తులకు మకర జ్యోతి దర్శనం కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం స్వామివారిని రాజమహేంద్రవరం మాజీ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ ప్రముఖ వ్యాపారవేత్త చల్లా శంకర్రావు శ్రీమతి సూర్య ప్రభ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు గురుస్వామి సాదరంగా ఆహ్వానించి స్వామివారికి వీరిచే పూజలు నిర్వహించారు

# రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ గా పెదపూడి విజయ్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం జనసేన నాయకులు డా.బి.ఎన్. రాజ్.పిఠాపురం పట్టణం చెందిన జనసేన నాయకులు తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన పెదపూడి విజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేసిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మరియు జనసేన నాయకులు డా.బి.ఎన్.రాజ్.ఈ కార్యక్రమంలో మహేంద్రాడ వెంకటేశ్వరరావు, రవీంద్ర, సునీల్ జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెదపూడి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ.



ప్రజా భూమి పెదపూడి

మండల కేంద్రమైన పెదపూడి లోని పోలీస్ స్టేషన్ ను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మిక తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ పరిసరాలను, భవనమును పరిశీలించినారు .పోలీస్ స్టేషన్ కు సంబందిం చిన వివిధ రికార్డులను పరిశీలించి పెదపూడి ఎస్సైకి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి విషయమును రికార్డుల యందు జాగ్రత్తగా నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ ను ఎస్పీ సందర్శించిన సమయంలో పెదపూడి ఎస్సై రామారావు, కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు.

# ప్రభుత్వ విఫ్ ఆదేశాలతో దిగివచ్చిన ఫార్మా కంపెనీలు

## రైతుల సమస్యల పరిష్కారంపై ఫార్మా కంపెనీలు సానుకూలత



ప్రజా భూమి తుని

గత ఒప్పందాలను బుట్టదాఖలు చేసిన అరబిందో, దివీస్, పోర్టు కంపెనీలపై తొండంగి మండలంలోని తీర గ్రామాలు బుసలు కొడుతున్నాయి.నిర్వాసితుల ప్యాకేజ్,కాలుష్య నియంత్రణ వంటి అంశాలను ఫార్మా కంపెనీలు పెడచెవిన పెట్టాయి.కాలుష్య రహిత కర్మాగారాలకు ప్రభావిత గ్రామాలు అభ్యంతరం చెప్పలేదు.అయితేఈప్రాంతంలో నిర్మించిన పరిశ్రమల నుంచి విషతుల్య వాయువు వెలువడడం, రసాయనిక వ్యర్థాలు సముద్రంలోకి విడుదల అవుతున్న తీరుపై కోన గ్రామాలు ఫార్మా కంపెనీల వైఖరిని తప్పుపడుతూ ఉద్యమ భేరి మోగించారు.ప్రభుత్వ విఫ్ ఆదేశాలపై అధికార యంత్రాంగం స్పందించింది. ఈనేపథ్యంలో బుధవారం కలెక్రరేట్ లో కలెక్టర్, ఫార్మా కంపెనీలు,రైతు ప్రతినిధుల బృందంతో సంప్రదింపులు జరిపారు.సీనియర్ నేత యనమల రాజేష్ నేతృత్వంలో రైతు ప్రతినిధి బృందం తమ డిమాండ్లకు సంబంధించిన వినతిపత్రాన్ని కలెక్టర్ షాన్ మోహన్ కు అందజేసారు.కలెక్టర్ తో పాటు ఆర్డీవో శ్రీ రమణి, తహాశీల్దార్ ముఖర్జీల సమక్షంలో ఫార్మా కంపెనీలు కోన గ్రామాల ప్రజల డిమాండ్లపై సానుకూలత వ్యక్తం చేసాయి.ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఆదేశాలను పాటిస్తూ అన్ని సమస్యలను నెల రోజుల్లో పరిష్కరిస్తామని ఆయా కంపెనీల ప్రతినిధులు హామీ ఇచ్చారు.ఈసంప్రదింపుల్లో చొక్కా అప్పారావు,కొయ్యా కేశవ్, కొయ్యా సూరిబాబు,యాదాల రాజబాబు, కాలిపోయిన చంద్రరావు,కొయ్యగా మల్లేష్,మనుముల కొండబాబు, యాదాల సింహాచలం, పూర్తి సింహాచలం, బూర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబుకి ఘన సన్మానం

## హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నీలాద్రి రావు పేట గ్రామ టిడిపి అధ్యక్షులు కురుకూరి వీర వెంకట చౌదరి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్తకొండ బాబును ఈరోజు నీలాద్రి రావు పేట కుటమి నేతలు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారని ఏ పదవి చేసినా ఆ పదవి కి వన్నె తెచ్చే కొండబాబుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రభుత్వం గుర్తించి ఈ గౌరవం ఇచ్చారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, క్లస్టర్ ఇన్చార్జి లు పైడిపాల సూరిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, బుర్రి సత్తిబాబు, నీలాద్రి రావు పేట ఎంపీటీసీ సభ్యులు దార బల్ల శివ, నీలాద్రి రావు పేట టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తాళ్లూరులో వేంచేసి ఉన్న జి అన్న మఠం పై ప్రజాభిప్రాయ సేకరణ.



ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం తాళ్లూరు జియ్యన్న మఠం వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించి న అర్చకులు స్పందన ఫిర్యాదు పై ప్రభుత్వ యంత్రాంగం కదిలి వచ్చిందిఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ సెక్రెటరీ చైర్మన్ గాను ముగ్గురు కమిటీ సభ్యులు పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి, డిప్యూటీ కమిషనర్ ఎండోమెంట్ డిఎల్వి రమేష్ బాబు, ఆర్కాలజీ ఏడి నామ సుబ్బారెడ్డి, రెవెన్యూ అధికారులు ,పోలీసు అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు.

శతాబ్దాలు చరిత్ర కలిగిన తాళ్లూరు మఠానికి సంబంధించిన భూములు సుమారు 228.46 ఎకరాలు కలిగి ఉంది. అందులో 60 ఎకరాలు అర్చక స్వాములకు ధూప దీప నైవేద్యాలకు ఇవ్వగా 58. 94 ఎకరాలు ల్యాండ్యుకేషన్ లో పోగా 95.52 ఎకరాలు కోర్టు కేసుల్లో ఉంది. మిగిలిన 15 ఎకరాలు మాత్రమే ఎండోమెంట్ ఆధీనంలో ఉంది.కొంతమంది అర్చకులు ఈ ఆస్తి మఠానికి సంబంధించిన వాళ్ల దగ్గర ఉన్న తాళపత్ర లు ఆధారంగా ఈ ఆస్తి మాకే చెందుతుందని కొంతమంది కేసు వేయడం జరిగింది. 2009 తాళపత్రల ఆధారంగా ఆర్కాలజీ డిపార్ట్మెంట్ అర్చకులుకు అనుకూలంగా సర్టిఫికెట్ ఇవ్వటం జరిగింది. దాంతో కొంత మంది అర్చక స్వాములు కోర్టు నాశ్రయించారు. కొంతమంది అర్చక స్వాములు మఠాధిపతులుగా ప్రకటించకుండా ప్రభుత్వ ఆధీనంలోనే సంరక్షించే బాధ్యత చేపట్టాలని వంశపారపర్యంగా అర్చకులే సేవ చేస్తున్నామని అందువల్ల వారికే ఇవ్వాలని ఆరోపించారు. గ్రామస్తులు మాట్లాడుతూ దేవాలయానికి కోట్లాది రూపాయలు ఆదాయం ఉన్న విశేష కార్యక్రమాలకు గ్రామస్తులుమంతా చందాలు వేసుకుని నిర్వహించవలసిన పరిస్థితి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం సంబంధిత శాఖ అధికారులు మాట్లాడుతూ అర్చక స్వాములు మాట్లాడింది మరియు గ్రామస్తులు మాట్లాడిన వాటిపై ఈ రిపోర్టును పై అధికారులు పంపించి తకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అన్ని దానాల్లో కల్లా విద్యా దానం అత్యున్నతమైనది

## శ్రీ శివానంద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు స్వామి విష్ణు దేవానంద స్వామీజీ



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

అన్ని దానాల్లో కల్లా విద్యాదానం అత్యున్నతమైనదని శ్రీ శివానంద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు స్వామి విష్ణు దేవానంద స్వామీజీ, అధ్యక్షుడు డాక్టర్ బి అనిల్ కుమార్, గౌరవ సభ్యులు పి శేషగిరి లు కొనియాడారు. ఈ మేరకు ఎర్రవరం శ్రీ సూర్య విద్యా సంస్థల అధినేత కొళ్లుమళ్ల వీర వెంకట సత్యనారాయణ ను విద్య వినయ సంపన్న బిరుదుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కె.వి.వి సత్యనారాయణ ఎలియాస్ వీరబాబు మాట్లాడుతూ చిర కాలం నుండి విద్యపై మక్కువ ఉండడం తో తాను విద్యా సంస్థలను స్థాపించడం జరిగిందన్నారు. అంచల లంచలుగా విద్యా సంస్థలను అభివృద్ధి చెందిస్తూతూ నేటికీ డిగ్రీ,బిఎస్సి, నర్సింగ్ కోర్సులను విద్యార్థుల కు అందించడం జరుగూతుందన్నారు . పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో విద్యను అందించాలని సదుద్దేశంతో విద్యాసంస్థల స్థాపించినట్లు ఆయన వెల్లడించారు . ఏలేశ్వరం మండలంలోని కాక ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న ప్రతి పేద విద్యార్థికి తక్కువ ఫీజు తో విద్యను అందించాలని తన సంకల్పమని ఆయన తెలిపారు. ఈ సన్మానం కార్యక్రమాలో కె వి వి సత్యనారాయణ దంపతులతో పాటు పాలచర్ల నాగేంద్ర చౌదరి దంపతులను (జగ్గంపేట) సేవా రత్నం, పూడి శ్రీనివాసరావు దంపతులను (పెద్దాపురం) కవి రత్న బిరుదుల బహుకరిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రవరం గ్రామ సర్పంచ్ బిశెట్టి అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ మైరాల కనకారావు, తోట హరి, బట్టా రాంబాబు, కళాశాల ప్రిన్సిపల్ ఎలమంచిలి శేఖర్, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కళాశాల బృందం కరస్పాండెంట్ కొళ్ళుమల్ల వీర వెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# యనమలతో పీతల సుజాత, బొడ్డు వెంకటరమణ చౌదరి మర్యాదపూర్వకభేటీ



ప్రజా భూమి తుని

రాష్ట్రంలో పలు కార్పోరేషన్ లకు నామినేట్ అయిన చైర్మెన్లు తెలుగు దేశం పార్టీ సిద్దాంత కర్త అగ్రనేత యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు ఇందులో భాగంగా ఇవాళ రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి చైర్మన్ మాజీ మంత్రి పీతల సుజాత పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిశారు అదేవిధంగా .రూడ చైర్మన్ గా నియమితులైన రాజా నగరం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి శాసనమండలిలో అధికార పక్ష నేత యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగాకలిశారు.ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి తదనుగుణంగా రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పాలక మండలి మౌళిక వసతుల కల్పన నకు కృషి చేయాలని కోరారు.అలాగే కార్పోరేషన్ చైర్మెన్లగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు కూడ యనమలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శాసనసభలో మాట్లాడిన తీరు భేష్

## సీనియర్ నాయకుడు అలమండ చలమయ్య

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్ సీనియర్ నాయకుడు చలమయ్య మాట్లాడుతూ శాసనసభలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా నియోజకవర్గ సమస్యల గురించి శాసనసభలో నియోజకవర్గాన్ని ఏ రకంగా అభివృద్ధి చేయాలన్న అభివృద్ధికి అనుగుణంగా శాసనసభలో అనేక విషయాలు చర్చించడం జరిగింది.అన్నిటికన్నా ముఖ్యమైనది దేశానికి వెన్నుముక అయిన రైతు గురించి శాసనసభలో ఆమె మాట్లాడిన తీరు రైతులు అందరూ కూడా సంతోషంగా ఉన్నారని ఇక్కడ మనం గమనించవలసిన విషయం ఏమిటంటే ఏలేరు రిజర్వాయర్ ఏలేశ్వరం నగర పంచాయతీలోనే ఉంది కానీ మా రైతులకి ఏమీ ఉపయోగపడే పరిస్థితి లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆమె మాట్లాడిన తీరుకి పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేరు రిజర్వాయర్ లోకి నీరు వచ్చి ఏలేరు లెఫ్ట్ కెనాల్ ద్వారా మనకి ఈ ప్రతిపాడు నియోజకవర్గ ఎంతైతే ఉందో విస్తీర్ణం 65 కిలోమీటర్లు ఏలేరు లెఫ్ట్ లో నీరు ప్రవహిస్తుంది పూస్తాయిలో మెట్ట ప్రాంతం ఉంది ఏలేరు రిజర్వాయర్ పక్కన ఉన్నటువంటి తిమ్మరాజు చెరువుకి సుబ్బారెడ్డి సాగర్ చంద్రబాబు సాగర్ పంపా రిజర్వాయర్ మెట్ట ప్రాంతంలో ఉన్న అన్నిటికీ కూడా రైతులకి సాగునీరు ఏలేరు లెఫ్ట్ కెనాల్లో వరకు పూర్తిస్థాయిలో నీరు అందించడం జరుగుతుంది ఇదేవిధంగా ఏలేశ్వరం మండలం మేరక ప్రాంతంలో ఉన్న జడ్డింగ్ అన్నవరం తూర్పు లక్ష్మీపురం గొంటువానుపాలెం లో కూడా కలుపుకొని రిజర్వాయర్ నీరు ఇచ్చే హక్కులు కల్పించడం కోసం దాన్ని పూర్తిస్థాయిలో శాసన సభ్యురాలు ఆమె ఇచ్చిన హామీ ప్రకారం అది శాసనసభలో అడిగిన మాటల ప్రకారం అది మనం సాంక్షన్ చేయించుకోగలిగితే ప్రతిపాడు నియోజకవర్గము కాకినాడ పార్లమెంటులో అత్యధికంగా రైతులు ధాన్యం పండించుకొనందుకు వీలుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బోధ చిరంజీవి, జామి ఆదినారాయణ, కడిమిశెట్టి వాసు, బెల్గాని శ్రీను, కాకాడ నాగేశ్వరరావు, ఇంజరపు బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ రిచ్ పాయింట్ వద్ద టన్ను ఇసుక ధర వంగలపూడి -1 రూ. 67.59 , వంగలపూడి -2 రూ.70.19 లుగా నిర్ణయం

## ఓపెన్ రీచ్ ల వద్ద రూ.270 నుంచి రూ.300 లకు అమ్మడం పై ఫిర్యాదు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం/ సీతానగరం

వినియోగదారుడికి మార్గదర్శకాల మేరకు మాత్రమే త్రవ్వకాల చెల్లింపు చార్జీలు వసూలు జరపాలి నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో అటువంటి వారి అనుమతులు రద్దు చెయ్యడం జరుగుతుందిజాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు అన్నారు మెసర్స్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ వారికి నవంబర్ 11 వ తేదీన ఆరు నెలలు కోసం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చెయడం జరిగిందన్నారు. వాస్తవంగా నవంబర్ 11 2024 నుంచి మే 10 2025 వరకూ రీచ్ వద్ద లావాదేవీల విషయంలో ఇచ్చినటి వంటి అనుమతులు తక్షణం రద్దు చెయ్యడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియ చేశారు.ఈ పర్యటనలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ , ఇతర అధికారులు, బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులు ఉన్నారు

# కాజులూరులో ముగిసిన గ్రంథాలయవారోత్సవాలు!



ప్రజాభూమి, రామచంద్రపురం. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, కాజులూరు శాఖ గ్రంథాలయ సంస్థ, 51 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు .ఈనెల 14న మొదలై బుదవారంతో ముగిసాయి, కాజులూరు శాఖ గ్రంథాలయ అధికారి ఏ .ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ జాన్ , గ్రామపంచాయతీ సెక్రటరీ ఈశ్వరి, గ్రామ పెద్దలు యాళ్ల వెంకటరమణ, తదితరులు విచ్చేశారు, ఈసందర్భంగా ఎంఈఓ జాన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు, పుస్తక పఠనం ప్రాముఖ్యం గురించి, పుస్తకాలు చదవడం ద్వారా వచ్చే జ్ఞానం గురించి ఆలోచన చేసి అందరూ తప్పకుండా బుక్స్ చదవాలని తెలియజేశారు, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి మాట్లాడుతూ పిల్లలు ప్రతిదీ గుర్తుపెట్టుకుని కొత్తగా ఆలోచన చేసి మంచి విజయాలు సాధించాలంటే పుస్తక పఠనం ఎంతో మంచిదని తెలియజేశారు, మాజీ సొసైటీ అద్యక్షులు యాళ్ల వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి విషయంలోనూ పిల్లలందరూ పోటీ తత్వం పెరిగేలాగా, సెల్ ఫోన్స్ కాకుండా, బుక్స్ చదివే పోటీలు పెట్టుకోవాలని సూచించారు, ఈ సందర్భంగా దివంగత అన్యం గోవిందు జ్ఞాపకార్థం శ్రీరామ్ అభ్యుదయ చారిటీ, ద్వారా చైర్మన్ అన్యం శ్రీరామచంద్రమూర్తి అందజేసిన ప్రతిభ గల విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాళ్ళ రామకృష్ణ అన్యం గోపి, సలాది వీరబాబు,చోడిశెట్టి శ్రీను, గొర్రెల పల్లంరాజు, గ్రంథాలయ ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హసన్ బాదలో వైభవంగా సామూహిక బిల్వార్చన!





ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురం మండలం హసన్ బాధ గ్రామంలో వేంచేసియున్న శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం బహుళ పంచమి సందర్భంగా ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో సామూహిక లక్ష బిల్వార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది.ఉదయం నుండి స్వామివారికి గణపతి పూజ, మహన్యాసము,ఏకాదశ రుద్రాభిషేకము, రుద్ర హెూమము, బిల్వార్చన కుంకుమార్చన, మహాలింగార్చన,నీరాజన మంత్రపుష్పములు ఇచ్చాది కార్యక్రమాలతో పాటు భక్తుల సహకారంతో అన్నసమారాధన వంటి కార్యక్రమాలు నిర్వహించారు . గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈకార్యక్రమంలో స్థానిక భక్తులేకాకుడా చుట్టుపక్కల గ్రామాల్లో భక్తులు సైతం పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాగా ఈకార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు,చింతపల్లి సతీష్ దంపతులు, చోడిశెట్టి బద్రరావు,బొల్లం సత్తిరాజు, చక్కా తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# ద్రాక్షారామం పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ !



ప్రజాభూమి, రామచంద్రపురం ద్రాక్షారామం ఉన్నత పాఠశాలను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.కే. సలీం భాష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థుల భాషా కౌశలాలను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా జిల్లాలో అత్యధిక మంది విద్యార్థులు కలిగిన ప్రథమ అయిదు పాఠశాలల్లో ఒకటిగా నిలిచినట్టు గుర్తించారు. రానున్న పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల ముందుండాలని విద్యార్థులకు సూచించారు . ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఉపాధ్యాయులు సక్రమ ప్రణాళికలు రూపొందించాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేక శ్రద్ధతో అనుసరణ ఉదయం మరియు సాయంత్రం నిర్వహించే అదనపు తరగతుల్లో మహిళా ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి అవసరాలను తెలుసుకుని, విద్యార్థుల అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు జిల్లా సైన్స్ అధికారి గిరజాల సుబ్రహ్మణ్యంతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో పనిచేసే కార్మికులు బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలి.

# కార్మికులపై కాంట్రాక్టర్ బెదిరింపులు ఆపాలి

## బకాయి జీతాల కోసం అధికారులు చర్యలు తీసుకోవాలి.




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ కాకినాడ జిల్లా అచ్చంపేట నుంచి యాంకర్ ఏజ్ పోర్టు వరకు జరుగుతున్న హైవే రోడ్డు నిర్మాణ కార్మికులు స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ అచ్చంపేట నుంచి యాంకరేజ్ పోర్టు వరకు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పనుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టర్ గత 4 నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదని వేతనాలు ఇవ్వాలని కార్మికులు కాంట్రాక్టర్ ని అడుగుతుంటే మీరు జీతం అడిగారంటే మిమ్ములను కొట్టు పారేస్తాను, చంపేస్తాను అంటూ బెదిరించి మీరు ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపొండి అని రెండు రోజుల నుంచి భోజనం కూడా పెట్టడం లేదని ఇది చాలా దారుణం అన్నారు. ఈ కార్మికులు మన కాకినాడ జిల్లాతో పాటు మన రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన వారు పొట్ట చేత పట్టుకొని ఉపాధి కోసం ఇక్కడికి వచ్చి పని చేస్తూ ఉంటే చేసిన పనికి కూడా వేతనాలు ఇవ్వకుండా బెదిరించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. తక్షణమే ఈ విషయంపై జిల్లా అధికారులు కలుగజేసుకుని హైవే రోడ్డు పనుల్లో పనిచేసే కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులను బెదిరిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే జీతాలు చెల్లించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామమూర్తి,శ్రీనివాస్, నాగేంద్ర బాబు, నాయుడు, ఈశ్వర్, రామకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు సమృద్ధిగా ఇందన వనరులు అందించడమే విద్యుత్ శాఖ ప్రధాన లక్ష్యం!

## విద్యుత్ శాఖ డి.ఈ ఈ రత్నాలరావు.



ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం సబ్ డివిజన్ ఆఫీసులో భవిష్యత్తు తరాలకు ఇంధన వనరులను సమృద్ధిగా అందించటమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ఆదాపై దృష్టి సారించాయని తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ ఈపీడీసీఎల్ రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , కె .మురళీమోహన్ రావు లు తెలిపారు కేంద్రం ప్రవేశపెట్టిన ఉర్జవీర పథకంపై బుధవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో శ్రీప్రజా కాంతి ఎలక్ట్రిషన్ ప్లంబర్ అండ్ రివైండింగ్ వర్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డివి .కృష్ణ ,సెక్రటరీ మల్లికార్జున్ రెడ్డి తదితరులకు 50 మందికి శిక్షణ ఇచ్చారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగ దారులు ఇంట్లో వినియోగించే ఫ్యానులు ట్యూబ్ లైట్స్ ,లైట్స్ కరెంటు స్టవ్ ఏసి పరికరాలు విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు ఫైవ్ స్టార్ రేటింగ్ పరికరాలను వినియోగించడంతో విద్యుత్ ఆదా అవుతుందన్నారు గృహాలకు ఎలక్ట్రికల్ వైరింగ్ చేసే ఎలక్ట్రీషియన్లు ఈదశగా వినియోగదారుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు ఉర్జావీర పథకంలో నమోదు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి పారితోషకాలు ఇస్తుందన్నారు ఉర్జావీర వెబ్ సైట్ లో ఎలక్ట్రిషన్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు 22న గుంటూరులో ఈ పథకాన్ని సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు .అప్పటికి డివిజన్ పరిధిలో ఉన్న ఎలక్ట్రిషన్లు ఉర్జావీర వెబ్ సైట్ నమోదు చేసేలా కృషి చేస్తామన్నారు అనంతరం అసిస్టెంట్ ఇంజనీర్ రామచంద్రపురం రూరల్ ఎంవి. రమణ ఉర్జావీర పథకంపై ఎలక్ట్రిషన్ లకు ఈఊ అవగాహన కల్పించారు.

# కోలసంబరం సృష్టి కర్త కాటయ్య విగ్రహం వెల్లగ్రామంలో ఆవిష్కరణ!





ప్రజాభూమి ,రామచంద్రపురం. కోల సంబరంకళకు మూల పురుషుడైన చిక్కాల కాటయ్య విగ్రహన్ని శ్రీవెంకటేశ్వర దుర్గాదేవి కోలసంబరం కళాకారుల కమిటీ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులతో ఆవిష్కరణ గావించారు.సుమారుగా 200 సంవత్సరాల క్రితం తిరుమల తిరుపతికి కాలినడకన నడిచి వెళ్లి ఈకోల సంబరం కథను కవీకరించిన కారణంగా నాటినుండి నేటి వరకు వేలాది మంది ఈకళను జీవనోపాధిగా చేసుకుని బ్రతుకుతున్నతరుణంలో ఆయన మహ పురుషుని విగ్రహావిష్కరణకు సంకల్పించారు దీంతో వారంతా ఏకస్తులై కాటయ్య జన్మస్థలమైన వెల్ల గ్రామంలో శ్రీవెంకటేశ్వర దుర్గాదేవి కోల సంబర కళాకారుల కమిటీ ఏర్పాటు చేసుకుని బుధవారం చిక్కాల కాటయ్య విగ్రహన్ని వెల్ల గ్రామంలో శ్రీదేవిభూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోకోరంగి కెనాల్ గట్టున ఏర్పాటు చేసుకుని విగ్రహ ప్రతిష్ట చేసుకోవడం జరిగింది. కళాకారులకు అందించే అన్ని రకాల హక్కులను తమకు కల్పించాలని మేము కళాకారులుగా గుర్తించాలని, సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న మాఅందరికీ ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందించాలని, పేద కళాకారులను ఆదుకోవాలని ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలు కళాకారులు విన్నవించుకున్నారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం , జనసేన పార్టీ ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ , జనసేన నాయకులు చిక్కాల దొరబాబు , తోట త్రిమూర్తులు తనయుడు పృథ్వీరాజ్ , ఎంపీపీ అంబటి భవాని , బుంగా రాజు, కమిటీ ప్రెసిడెంట్ ఈతా దుర్గారావు, , వైస్ ప్రెసిడెంట్ వాసంశెట్టి లక్ష్మణరావు , మైగాపుల శ్రీను , సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, ఎంపిటిసి చిక్కాల స్వామికాపు పోతాబత్తుల విజయకుమార్ , అల్లం చంటి , కణితి రాంబాబు, గుండుబోగుల లక్ష్మణరావు, పాముల వీరభద్ర రావు , వట్టికూటి ఏసుబాబు , కడియం మండలం బిజెపి ఇన్చార్జ్ నాగులపల్లి వీరబాబు , విగ్రహశిల్పి వడయార్ , కమిటి పెద్దలు గ్రామ ప్రజలు కళాకారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల విధులు బాధ్యతలు పై శిక్షణ

## డిసెంబర్ 5 వ తేదీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి జిల్లాలో 20 పోలింగు కేంద్రాల ఏర్పాటు

## - కలక్టర్ పి ప్రశాంతి



ప్రజాభూమి, రాజమహేంద్రవరం,

ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో పాల్గొనే మార్గదర్శకా లను ఖచ్చితంగా పాటించాలని, ఇందుకు సంబంధించి శిక్షణ సామాగ్రి పై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఏఆర్వో, సహాయ ఎన్నికల సిబ్బందికి పోలింగ్ కేంద్రాల నిర్వహణ, పోలింగ్ రోజున విధులు నిర్వహించే విధి విధానాలు పై శిక్షణ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా కలెక్టరు ప్రశాంతి, డీ ఆర్వో టి సీతారామ మూర్తి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లడుతూ, ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది నిర్వహించే విధులపై స్పష్టమైన అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. సార్వత్రిక ఎన్నికల విధానంలో ఈ వి ఎమ్ యంత్ర పరికరాలతో కాకుండ, బ్యాలెట్ పేపర్ ఉపయోగించి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫారం 16 ద్వారా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల విధుల్లో భాగంగా సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే క్రమంలో బాధ్యతలు ఉంటాయన్నారు. ఫారం నెంబర్ లలో మార్పు తప్ప ఒకే విధంగా భర్తీ చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో అనుభవం ఉన్న వారినే పోలింగ్ కేంద్రాల విధుల్లో నియమిస్తున్నట్లు తెలిపారు. సక్రమంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్ల కు అవగాహనా కల్పించడం, ఓటరు స్లిప్ మడత పెట్టడం పై తగిన జాగ్రత్తలు తీసుకుంటే, ఇన్వాలిడ్ ఓటు లేకుండా చూడడం సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో ఓటు లెక్కింపు ప్రక్రియ ఉంటుందని కలెక్టరు తెలియ చేశారు.మొదటి పోలింగ్ అధికారి విధులు, బాధ్యతలు, సవాల్ ఓటు , టెండర్ ఓటు , అంధుల నిస్సహాయ ఓటు వేసే విధానంలో అవగాహన కల్పించడం జరిగింది. బ్యాలెట్ బాక్సు, బ్యాలెట్ పేపర్, మార్క్డ్ కాపీ, పేపర్ సీల్, మెటల్ సీల్, రబ్బర్ స్టాంప్, ఫారం 14, 15 , 16 పై అవగాహన కల్పించడం జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద లోపలికి రావడానికి, బయటకు వెళ్ళడానికి వేరే వేరే మార్గాలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ శిక్షణా తరగతులకి ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి ఎమ్. మాధురీ, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంధాలయము, రాజమహేంద్రవరం 57వ జాతీయ గ్రంధాలయ ముగింపు వారోత్సవములు

## ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని సద్వినియోగపరచుకోండి.పీవీఎస్ కృష్ణారావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రతీ విద్యార్థి గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని గ్రంథాలయ పరిరక్షణ తమ భాధ్యత గా భావించాలనిపి.. వి.ఎస్.కృష్ణారావు తెలియచేసారు.బుధవారం ఉదయం శ్రీ లక్ష్మీ కృష్ణ నృత్యాలయం నుంచీ గురు శ్రీ నాట్య విశారద కొప్పినీడి స్వప్న గారి శిష్య బృందం వారిచే నృత్యప్రదర్శన, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ అనంతరం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పి. వి.ఎస్.కృష్ణారావు, అరిపిరాల నారాయణ రావు, మారిసెట్టి సత్యనారాయణ విచ్చేశారుకార్యక్రమానికి అధ్యక్షత వహించిన పి..వి.ఎస్. కృష్ణారావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని గ్రంథాలయ పరిరక్షణ తమ భాధ్యత గా భావించాలని తెలియచేసారు. ముందుగా శ్రీ నాట్య విశారద కొప్పినీడి స్వప్న గారికి జ్ఞాపిక శాలువా తో సత్కరించి అనంతరం నృత్యప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు, వివిధ పోటీలలో గెలుపొందిన విధ్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికేట్ లు జ్ఞాపికలు బహుకరించారు. అనంతరం అతిధులకు సత్కారం జరిగింది. 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సహకరించిన సిబ్బందికి, పాఠకులకు గ్రంథాలయ అధికారిణి జి. శ్రీదేవి కృతజ్ఞతలు తెలియచేసారుఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు, తల్లితండ్రులు, పాఠకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు

# ఉచిత ఇసుక పధకంలో నిరాశ చెందుతున్న ప్రజానీకం

**దళారుల చేతుల్లోకి ఉచిత ఇసుక**

**వందలాదిగా ట్రాక్టర్లతో ఇసుక రవాణా**

**రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాల్లో ఉచిత ఇసుక చాలా ప్రధానమైన అంశం**



ప్రజా భూమి కొత్తపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు ఇసుకను ఉచితంగా అందజేయాలనే ఆలోచనతో మంచి నిర్ణయం తీసుకున్నప్పటికీ అది సామాన్య ప్రజలకు అందడం లేదని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇసుక ర్యాంపులో ఒక ట్రాక్టర్ కు 500 రూపాయలు వసూలు చేయగా అది ప్రజలకు చేరేసరికి 2500 నుండి 3000 వరకు ధర పలుకుంతుంది మధ్యలో అటు ప్రభుత్వఆదా యానికి గండి పడటంతో పాటు ఇటు ప్రజలకు ఉచిత ఇసుక దక్కడం లేదని ప్రజలు నిరుత్సాహపడుతున్నారు ఉచిత ఇసుక పేరుతో దళారులు వందలాదిగా ట్రాక్టర్లతో ఇసుకను తరలించి అక్కడ నుండే లారీల్లో నింపుకొని 10 నుంచి 15 వేల రూపాయలకు అమ్ముకుంటూ ఉచిత ఇసుక పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోవడంతో దీనిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు జోక్యం చేసుకుని అక్రమ ఇసుక రవాణా అడ్డుకుని సామాన్య ప్రజలకు ఇసుకను అందుబాటులో వుండే విధంగా చూడాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారుమరొక ముఖ్య విషయం ఈ ఇసుకను తరలించే క్రమంలో ఫిట్ నెస్ లేని చాలా ట్రాక్టర్లు రోడ్ పైకి తెచ్చి డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్ లతో నడిపిస్తు రోడ్ పై పోటా పోటీగా నడుపుతూ ప్రమాదలకు గురి చేసే విధంగా ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు

# కాకినాడ జిల్లాలో బాలికల పట్ల అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించే వారి పట్ల కఠినమైన చర్యలు చేపడతాం

## కలెక్టర్ షణ్మోహన్ సగిలి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ జిల్లాలో బాలల పట్ల అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించే వారి పట్ల పోక్సా చట్టం క్రింద కఠినమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు.బుధవారం స్థానిక అంబేత్కర్ భవన్ స్టేడియంలో ఐసిడిఎస్, విద్య, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిధిగాను, అసిస్టెంట్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు గౌరవ అతిధులుగాను హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అపురూపమైన దశని, దాన్ని మధురమైన ఘట్టంగా నిలిపేందుకు బాలలకు ప్రత్యేక హక్కలు కల్పించి, వారి రక్షణ కొరకు పోక్సా వంటి కఠినమైన చట్టాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. అయినప్పటికీ బాలల పట్ల లైంగిక అకృత్యాలు, హక్కుల హననం కొనసాగడం దురదృష్టకరమని, ఇటువంటి దురాగతాలను అరికట్టవలసిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలల పట్ల జరుగుతున్న అమానుష సంఘటనల పట్ల ఆవేదనతో ఆయన కొద్ది సేపు ఉద్వేగానికి లోనయ్యారు. చైల్డ్ సేఫ్ జిల్లాగా కాకినాడను తీర్చిదిద్దే లక్ష్యంగా జిల్లాలో 6 నెలల పాటు ఉద్యమ కార్యాచరణను అమలు చేపట్టి, చైల్డ్ అబ్యూజ్ నివారణకు గుడ్-బ్యాడ్ టచ్ గురించి, బాలబాలికల్లోను, పిల్లల హక్కులు, రక్షణ, పోక్సో చట్టం పట్ల పెద్దలలోను విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. పిల్లల పట్ల ఎవరైనా అనుచితంగాను వ్యవహిస్తే పోక్సో చట్టం క్రింద కఠినమైన చర్యలు గైకొంటామని ఆయన స్పష్టం చేసారు. తమ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే బాలలు 1098, 112 హెల్ప్ లైన్లకు ఫోన్ చేయవచ్చునని, 7331126044 నెంబరుకు వాట్సాప్ ద్వారా కూడా తెలియజేసి తక్షణ సహాయం పొందవచ్చునన్నారు. అలాగే 112 కంట్రోల్ రూమ్ నెంబరుకు సభికుల నుండి ఫోన్ చేయించి, అత్యవసర రక్షణ పోలీస్ శాఖ ద్వారా ఎలా పొందవచ్చో లైవ్ డెమో ద్వారా కలెక్టర్ వివరించారు. బాలల రక్షణకు ఏర్పాటు చేసిన అత్యవసర రక్షణ వ్యవస్థల ఫోన్ నెంబర్లతో ముద్రించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

## సీనియర్ జర్నలిస్టు ఓబయ్యు కు ఘన సత్కారం

ప్రజాభూమి మార్కాపురం



జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్కాపురం లో సీనియర్ జర్నలిస్టు పల్లా ఓబయ్య కు ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాళంరాజు రామకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులకు %ప్రజ%ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని కోరారు. జర్నలిస్టు కుటుంబాల సంక్షేమం కోసం జాప్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు లు శివ కేశవ, నరేంద్ర, శ్రీనివాస్, వాసు, నాగార్జున, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం లో ఏ ఓ దేవ్ రెడ్డి శ్రీనివాసులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలం లోని కొండేపల్లి, మిట్ట మీదిపల్లి గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శనగ, మిరప పంట పొలాలను రైతులతో కలిసి సందర్శించారు. శనగ పంటలో ఎండు తెగులు గుర్తించి, శనగ పంటలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న, శనగ పంట బెట్టకు వచ్చిన, లేదా భూమిలో ఫ్యూజేరియం శిలీంద్రం ద్వారా వేరువ్యవస్థ నాశనం అవుతుందని, తద్వారా మొక్కకు నీరు, పోషకాలు అందవని తెలిపారు. దాని నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బెన్ డిజం ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. తదనంతరం కొండేపల్లి, మిట్టమీదిపల్లి గ్రామాల యందు గ్రామసభలు ఏర్పాటు చేసి రబీ పంటల యొక్క పంటల బీమా గురించి వివరించారు. హెచ్.ఓ రమేష్ ఈ కార్యక్రమంలో ఉద్యానవన పంటల గురించి ముఖ్యంగా మిరపలో ప్రస్తుతం వచ్చే కొమ్మ ఎండు తెగులు గురించి, దాని నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొండేపల్లి, మిట్టమీదిపల్లి రైతుసేవా కేంద్రం సిబ్బంది హైమవతి, రమణి మరియు రైతులు పాల్గొన్నారు.

## దుప్పట్లు అందజేసిన సామాజిక కార్యకర్త మొగిలి మల్లికార్జున్





ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త మొగిలి మల్లికార్జున్ రావు చలికాలంలో ముసలి వాళ్లు దిక్కు తోచక కప్పుకోవ డానికి దుప్పటి కూడా లేక గజగజ వణుకుతున్న ముసలి ప్రాణాలను చూసి చలించిపోయిన మల్లికార్జున రావు తన సొంత నిధులతో 100 దుప్పట్లను కొనుగోలు చేసి బిక్షాటన చేస్తున్న ముసలి వాళ్లకు అందించడం జరిగింది అనాధలకు అన్ని ఉండి కూడా తల్లులకు అన్నం పెట్టని అలాంటి వారికి కూడా దుప్పట్లు అందజేయడం జరిగింది. రైల్వే స్టేషన్లో రైల్వే పోలీసుల సహకారంతో మరి కొంతమంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ పట్టణ బిజెపి మహిళా అధ్యక్షురాలు మిరియాల వాసుప్రియ బిజెపి నాయకులు గోనుగుంట్ల శ్రీధర్ హనుమాన్ మెన్స్ వేర్ యజమాని రామకృష్ణ అరిటేడ్ సిరి కల్చర్ ఆఫీసర్ గురుమూర్తి మునిసిపల్ వాటర్ సప్లై వర్కర్ కనకయ్య సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్, మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.. డిఎస్పీ నాగరాజు





ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం సబ్ డివిజన్ పోలీస్ అధికారి అయిన యు.నాగరాజు, మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు మరియు రూరల్ ఎస్సై పి అంకామరావుల అధ్వర్యంలో మార్కాపురం మండలం దరిమడుగు గ్రామ సమీపంలో ఉన్న ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న విద్యార్థులందరికీ సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, మహిళలు పిల్లలపై నేరాలు, ట్రాఫిక్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎమ్ షంషేర్ అలీబేగ్, ప్రిన్సిపాల్ శ్రీధర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలోని అయ్యప్ప స్వాములకు బుధవారం తొండూరు మండలం తేలూరు గ్రామానికి చెందిన బి వీ.ఎస్.ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సుమారు ఎనిమిది వందల మంది అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నము, రాత్రి సమయాలలో భిక్ష ఏర్పాటు చేశారు . ముందుగా మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి ఆయన పేరు మీద అర్చనలు పూజలు నిర్వహించారు. అలాగే అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఆలయ అర్చకులు ఆయన పేరుమీద అర్చన నిర్వహించి పూజలు చేశారు. అనంతరం ఆయనను దుశాల్వాతో పూలహారాలతో సన్మానించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్షను ఏర్పాటు చేసి ఆయన స్వయంగా స్వాములకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం మహా పుణ్యకార్యమన్నారు. ఈ కార్యము నాకు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ,అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో పీఎంఏవైలో "అనంత"ను మొదటి స్థానంలో ఉండాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

రాష్ట్రంలో అనంతపురం జిల్లాను ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం(పీఎంఏవై)లో మొదటి స్థానంలో ఉండేందుకు అధికారులకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వీ. పేర్కొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం లబ్ధిదారుల అవగాహన వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం గుంతకల్ నియోజకవర్గం గుత్తి మండలంలోని జక్కల చెరువు గ్రామంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 పథకం మండలంలోని ఒక గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేయడానికి ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ప్రతి ఒక్క కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుంటుందని, కానీ దీనివల్ల గ్రామస్థాయిలోని ప్రజలకి దాని పట్ల అవగాహన ఉందా, లేదా? అని ఒక ప్రశ్నగా మారిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క పథకాన్ని చిట్టచివరి గ్రామానికి, లబ్ధిదారునికి అవగాహన కలుగు తుందో అప్పుడు ఆ పథకాన్ని సద్వినియోగం చేసుకోగలుగుతారని అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, వివిధ కార్యక్రమాలను జిల్లా కేంద్రంలోనే కాకుండా మారుమూల గ్రామాల్లో ఏర్పాటు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అలా నిర్వహించే గ్రామ సభలలో అధికారులు ప్రజాప్రతినిధులు వెళ్లి కూర్చొని మాట్లాడి నేరుగా సమాచారాన్ని తెలియ జేయడం వలన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఫలితాలను సాధించవచ్చని అన్నారు. కేంద్ర ఆవాస్ దివాస్ యోజన పథకం ముఖ్య ఉద్దేశం పేదలకు ఇల్లు కట్టించి



ఇవ్వాలని యోచనతో కేంద్ర నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం నుండి మ్యాచింగ్ గ్రాంట్ ద్వారా జిల్లాలకు అందజేస్తుందని తెలిపారు. దీనిలో ఒక ఇంటికి ఒక లక్ష 20 వేల రూపాయలు ప్రభుత్వం నుండి అందుతుందని అన్నారు. ఇందులో కొంతమందికి ఇంటి స్థలము ఉండి పక్కా గృహాలు లేనివారికి రెవెన్యూ శాఖ వారి ద్వారా పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చి ఇల్లు నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, ఇంకొకటి భూమిలేని వారికి ఇల్లు కావాలని అర్జీ దారుడు వస్తే అలాంటివారికి రెవెన్యూ శాఖ వారి ద్వారా భూమిని గుర్తించి లేఔట్లను తయారు చేసి ఇళ్లను కట్టించి ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం నుండి 1.20 లక్షల రూపాయలు ఇస్తుందని, దీనికి మీరు కొంత వేసుకొని ఇల్లు నిర్మాణం చేసుకోవచ్చని, అలా కూడా కాకుండా మొత్తం కూడా మీ వద్ద లేని పక్షంలో పొదుపు సంఘాల ద్వారా 30 వేల రూపాయలు పొదుపు సంఘాలలోని మహిళలకు అప్పుగా రొటేషన్ పద్ధతిలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇలా లక్ష యాభై వేల లో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవచ్చని అన్నారు. సమాజంలో ఒక ఇల్లు నిర్మించుకుంటే గౌరవం, ఆడపిల్లలకు భద్రత, ఆర్థిక భద్రత ఉంటుంది అన్నారు. ప్రభుత్వం ద్వారా నిర్మించే గృహ నిర్మాణాల సముదాయాల సంబంధించి మౌలిక వసతులు కల్పనకు ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు కాలువలు, ఇంకుడు గుంతలు, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మరింత ముందుకు తీసుకెళ్లే అవగాహన మరియు సద్వినియోగం కల్పించే దిశగా కృషి చేయాలని హౌసింగ్ పిడిని ఆదేశించారు. అనుమతులు ఇచ్చి ఇంకను పనులు ప్రారంభించని వారిని సంప్రదించి వారికి అవసరం ఉందో లేదో తెలుసుకుని మరొకరికి అవకాశం కల్పించే విధంగా చూసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని కోరారు. ఈ పథకం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, జిల్లాలో ఏ నిరుపేద కూడా ఇల్లు కావాలని వచ్చేవారికి ఇల్లు కట్టించి లబ్ధి పొందే విధంగా చూడాలని ఆర్డీవో, హౌసింగ్, ఉపాధి హామీఅధికారులకు ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ పనులను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులను లబ్ధిదారుల అంతే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జక్కల చెరువు గ్రామంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొని ఇళ్లలో నివసిస్తున్న బొలికొండ, సురేష్ బాబు, వీరారెడ్డి ఇళ్లను పరిశీలించి వారితో ఇంతకుముందు ఇలాంటి ఇండ్లలో ఉండేవాడిని, ఏ విధంగా ఉండేవారని, ఇండ్ల నిర్మాణం గురించి ఎవరు తెలియజేశారని, ఇల్లు నిర్మాణంలో ఏవైనా ఇబ్బందులు ప్రభుత్వ అధికారుల నుండి వచ్చాయా, సిమెంటు, ఇసుక తదితర విషయాలను అడిగారు. గతంలో మట్టి ఇండ్లలో, గుడిసెలలో ఉండేవారమని ప్రభుత్వ గృహ నిర్మాణ అధికారులు ఈ పథకం గురించి తెలియజేశారని తద్వారా ఇల్లు నిర్మించుకుని సంతోషంగా ఉన్నామని తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ శైలజ ,జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, తాసిల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్ , హౌసింగ్ ఈ మధుసూదన్ రెడ్డి,హౌసింగ్ ఏఈ సూర్యనారాయణ, ఎంపీపీ విశాలాక్షి, ఎంపీటీసీ నారాయణస్వామి, ప్రజా ప్రతినిధులు నారాయణ, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వాలపై తెదేపా నాయకులు ప్రత్యేక దృష్టి సారించండి

### -తెదేపా సభ్యత్వాలలో రాప్తాడు మండలం ప్రథమ స్థానంలో కొనసాగుతోంది

ప్రజాభూమి, రాప్తాడు



నియోజకవర్గంలో తెదేపా సభ్యత్వాల నమోదులో రాప్తాడు మండలం ప్రథమ స్థానంలో కొనసాగుతోందని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తెదేపా నాయకులు కార్యకర్తలు సభ్యత్వాల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రంలోనే రాప్తాడు మండలం ప్రథమ స్థానంలో నిలిచేలా సభ్యత్వ నమోదు చేయాలని మండల కన్వీనర్ పంపు కొండప్ప ,ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఈ సందర్భంగా వారు గ్రామ పంచాయతీల వారీ గా సభ్యత్వ నమోదును వివరించారు . బండమీదపల్లి 151 బూత్ 500 సభ్యత్వలతో రాప్తాడు నియోజకవర్గం లోని 1వ స్థానం కొనసాగుతోంది,భోగినేపల్లి 150 బూతు 432 సభ్యత్వలతో 2వ స్థానం,ఎర్రగుంట 155 బూతు, మరియు కొత్తపల్లి 146 వ బూతు రెండు గ్రామాలు పోటా పోటీగా 405 సభ్యత్వలతో నువ్వా నేనా అన్నట్లుగా 3వ స్థానం కోసం పోరాడుతున్నాయి, బండమీదపల్లి 152 బూతు 366 సభ్యత్వాలతో 4వ స్థానం,పుల్లలరేవు 158 బూతు 251 సభ్యత్వలతో 5వ స్థానం,హంపాపురం159 బూతు 237 సభ్యత్వలతో 6వ స్థానం, గొల్లపల్లి161వ బూతు 231 సభ్యత్వలతో 7వ స్థానం,హంపాపురం 160 బూతు 230 సభ్యత్వలతో 8వ స్థానం, బుక్కచెర్ల 145 బూత్ 224 సభ్యత్వాలతో 9వ స్థానంపరసన్నాయపల్లి 142 బూతు 207 సభ్యత్వాలతో 10వ స్థానంలో కొనసాగుతున్నాయి.

## ముదిగుబ్బ ఎంఈఓ-1 గా వేమన బాధ్యతలు

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండల విద్యాధికారి-1గా వేమనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాధికారి-2 రమణప్ప తోపాటు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని పాఠశాలల వివరాలతో పాటు వాటి స్థితిగతులు, విద్యార్థుల మధ్యాహ్న భోజన తీరు తదితర వివరాలను ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వన్ నేషన్ వన్ స్టూడెంట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆపార్ ఐడి వివరాల నమోదు గూర్చి ప్రధానోపాధ్యాయులతోచర్చించారు. ఈకార్యక్రమంలో ఫక్రుద్దీన్, ఈశ్వరయ్య, భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, సైపుల్ల, షబ్బీర్, శోభ, అరుణ, నాగలక్ష్మి, నారాయణ గౌడ్, మదన్, నరేష్, రాయుడు, శంకర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ కు ఘన సన్మానం



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించబడ్డ మేదర రవి కుమార్ ను వేంపల్లి లోని ఆయన నివాసంలో ఘనంగా టిడిపి నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జీవి.రమణ, ఏమిరెడ్డి కృష్ణా రెడ్డి, డాక్టర్ డి వి సుబ్బారెడ్డి, కావలి భాను కిరణ్, ఇడుపుల పాయ యూనిట్ ఇంచార్జ్ పోతి రెడ్డి శివ, కోనేటి మహేష్ కరీముల్ల, పురుషోత్తం రెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిసిఐ, లింకింగ్ తప్పనిసరి

ప్రజా భూమి ముద్దనూరు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే ఎన్ పి సి ఐ లింకింగ్ తప్పనిసరి అని కేంద్ర పోస్ట్ ఆఫీస్ బ్యాంకింగ్ అకౌంటు తప్పనిసరి గా ఉండాలని ప్రొద్దుటూరు డివిజనల్ పోస్ట్ ఆఫీస్ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ కేంద్రంలో ఆవరణంలో బుధవారం అకౌంట్లు ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది, ఇందులో భాగంగా అకౌంట్ చేసుకున్నా ప్రతి ఒక్కరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు డైరెక్ట్ గా మీ అకౌంట్లో నిధులు జమ అవుతాయని పోస్ట్ ఆఫీస్ అధికారులు తెలిపారు.

# పుష్కల్ ఆగ్రోటెక్ రిటైల్ అవుట్ లెట్ ను ప్రారంభించిన చైర్మన్ నందిగం శ్రీనివాసరావు

### మా ఉత్పత్తులతో రైతుల పురోగతి, ఆర్థిక అభివృద్ధి మా లక్ష్యమన్న చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని అంబకపల్లి రోడ్డు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సమీపంలో పుష్కల్ ఆగ్రోటెక్ రిటైల్ అవుట్ లెట్ ను శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ నందిగం శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ లో ఒకటైన పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను పులివెందుల రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీ స్ గత 29 సం"రాలు గా నాణ్యమైన సేంద్రియ , జీవన ఎరువులు , అగ్రో కెమికల్స్ లాంటి అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ, రైతుల యొక్క పురోగతికి , ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ రైతన్నల మన్నలను పొందుతున్న ఏకైక సంస్థ మా శివశక్తి గ్రూప్ కంపెనీస్ అన్నారు. ఈ రోజు పులివెందులలో పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను ప్రారంభించిన ముఖ్య ఉద్దేశం ఈ ప్రాంత రైతులకు నూతన వ్యవసాయం పై ఎంతో శ్రద్ధ ఉందని కొత్త ప్రయోగాలకు ఇక్కడి రైతులు ముందు ఉంటారని ఈ ప్రాంత రైతులు చాల అభ్యుదయంగా, నూతన టెక్నాలజీ అవలంభించుటలో ముందు ఉంటారని ఆయన అన్నారు. ఈ నియోజకవర్గంలోని గ్రామాల లో హార్టికల్చర్ ,అగ్రికల్చర్



బాగా అభివృద్ధి ఉందని అలాగే మా సంస్థ కూడా నూతన టెక్నాలజీ, నాణ్యమైన నూతన వ్యవసాయం ఉత్పత్తులను రైతులకు అందిస్తానమని ఆయన తెలియచేసారు . అనంతరం శివశక్తి గ్రూప్ ఆఫ్ మేనేజింగ్ డైరెక్టర్ జి హరీష్ బాబు మాట్లాడుతూ మా పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ నందు నాణ్యమైన ఉత్పత్తుల తో పాటు రైతులకు కావలసిన ఆగ్రో కెమికల్స్,సేంద్రియ,జీవన ఎరువులు అందించట మే కాకుండా రైతులకు కావలసిన పంటల విషయా లను,పంటలను ఆశించే చీడ పీడలను అరికట్టేం దుకు కావలసిన విషయాలను తెలుపుటకు మా అవుట్ లెట్ నందు ఆఫీసర్స్ ను నియమించడం జరిగిందన్నారు. రైతుల పంటలను వారుక్షేత్ర స్థాయిలలో పరిశీలించి తగు నివారణ చర్యలను తెలుపుటకు ఫీల్డ్ ఆఫీసుర్లను రైతులకు అందుబా టులో ఉంచడం జరిగిందన్నారు. సీఈవో కే. నరసింహారావు మాట్లాడుతూ మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో మొట్టమొదటిగా మా పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను పులివెందుల లో ఏర్పాటు చేయుట ఎంత సంతోషముగా ఉందని, రైతులు కూడా సహకరించాలని ఆయన తెలిపారు. అలాగే మా పుస్కల్ అగ్రిటెక్ సిబ్బంది రైతులు అందుబా టులో ఉంది రైతలు పంటలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శర్మ జనరల్ మేనేజర్ కే. శివ సాగర్ బాబు, రీజినల్ మేనేజర్ రాజశేఖర్ , శ్రీ రవీంద్ర శెట్టి , మేనేజర్ సురేష్ , కృష్ణ మూర్తి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# బాల్యం బలి కారాదు

**-పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలి-చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం,బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ సమితి, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో హిందూపురం మండలం చెర్లోపల్లి ఏపీ మోడల్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ రవినాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కొండప్ప పాల్గొని మాట్లాడారు, తల్లిదండ్రులు ప్రతి సెకండ్ మొబైల్ నందు గడుపుతూ పిల్లల కోసం సమయాన్ని వెచ్చించకపోవడం బాధగా ఉందని, తల్లిదండ్రుల బాటలోనే పిల్లలు కూడా నడుస్తూ తన చదువుని అదమరచి మొబైల్ జీవితాన్ని గడుపుతున్నారు.సమాజంలో ఏదో ఒక చోట బాలలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయంటే వాటికి ప్రధాన కారణం మొబైల్ వినియోగమేనని తెలిపారు. మొబైల్ వలన పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల మాటలని లెక్కచేయకుండా ఉన్నారని, ఉపాధ్యాయులు కూడా పిల్లల్ని ఏమి అనలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలియచేశారు. కరోనా తరువాత పిల్లలలో చదువు పట్ల ఆసక్తి తగ్గి సోషియల్ మీడియాకి ప్రభావితులై జీవితం నాశనం చేసుకుంటున్నారని వాపోయారు.మొబైల్ జ్ఞానాన్ని పొందడానికి మాత్రమే ఉపయోగించే విధంగా ఉండాలి తప్ప మొబైల్ జీవితం కారాదని తెలిపారు.బాలల సంరక్షణ కోసం పని చేసే వ్యవస్థ సేవలు పిల్లలు ఉపయోగించకోవాలని కౌన్సిలర్ శివలత ఔట్ రీచ్ వర్కర్ ప్రసన్న తెలిపారు. చదువునందు ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకి బహుమతులను అందచేశారుస అనంతర బాలలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తిప్పేసామి,ఉపాద్యాయలు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ సమితి కౌన్సిలర్ శివలత, ఔట్ రీచ్ వర్కర్ ప్రసన్న,అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ బి ఎన్ లో 80వ వసంతోత్సవ వేడుకలు

**జనవరి 3, 4, 5 తేదీల్లో మూడ్రోజుల పాటు వేడుకలు**

**- హాజరుకానున్న కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు**

**వసంతోత్సవాలను పండుగలా నిర్వహిస్తాం లి ఎస్ ఎస్ బి ఎన్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పరుచూరి రమేష్ బాబు**



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

శ్రీ సాయిబాబు జాతీయ పాఠశాల, కళాశాలల 80వ వసంతోత్సవాలకు దాదాపు 80 దశాబ్దాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీకారం చుట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కళాశాల ఆవరణంలో మూడు రోజుల పాటు వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమానికి పాఠశాల, కళాశాలల్లో చదువుకొని దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు, ఐఏఎస్ అధికారులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులకు ఆహ్వానం పలికేలా పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఎస్ ఎస్ బి ఎన్ విద్యాసంస్థల పూర్వ విద్యార్థుల సంఘం బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించింది. సంఘం జిల్లా అధ్యక్షుడు పరుచూరి రమేష్ బాబు మాట్లాడుతూ, 1945లో ఆదినారాయణ శ్రీ సత్యసాయిబాబా జాతీయ ఉన్నత పాఠశాలను స్థాపించడం జరిగిందన్నారు. ఎంతో ఉన్నతమైన, విలువలు కలిగిన విద్యను అందించాలనే సంకల్పంతో ఆయన పాఠశాలను ప్రారంభించారన్నారు. కాలక్రమేణా పాఠశాల కాస్త జూనియర్ కళాశాలగా, డిగ్రీ, పీజీ కళాశాలగా వృద్ధి చెందిందన్నారు. జమ్మి చెట్టు నీడన, బండ్ల చాటున సాగిన పాఠశాల నేడు మహావృక్షంలా తయారైందన్నారు. అలాంటి విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు ప్రతి ఏడాది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకుంటూ వారి వారి జ్ఞాపకాలను నెమరేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఎంతో మంది కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు, డీఎస్పీలుగా స్థిరపడ్డారన్నారు. ఈ నేపథ్యంలోనే ఆ పూర్వ విద్యార్థులతో పాటు... చదువులు నేర్పించిన పూర్వ ఆచార్యులు అందరూ కలిసి 80 వసంతోత్సవాల పేరిట పూర్వ విద్యార్థుల, ఆచార్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతోందన్నారు. జనవరి 3వ తేదీన పాఠశాల వేడుకలు, జనవరి 4వ తేదీన జూనియర్ కళాశాల వేడుకలు, జనవరి 5వ తేదీన డిగ్రీ, పీజీ కళాశాలల ఆత్మీయ సమ్మేళన వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన ప్రతిఒక్క విద్యార్థి ఎక్కడున్నా మూడ్రోజుల పాటు నిర్వహించే వేడుకల్లో పాల్గొని ఓ పండుగలానిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షులు పీఎల్ఎన్రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్ఆర్ నాగభూషణం, కార్యదర్శి సుంకు వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు శివచంద్ర, అన్నపూర్ణ, కోశాధికారి చంద్రశేఖర్ గుప్తలతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఇరాన్ లో జరిగే ఆసియా దేశాల మేయర్ల సదస్సుకు అనంత మేయర్ వసీం

## - ఇరాన్లో అనంత మేయర్ కు ఘన స్వాగతం

ప్రజాభూమి, అనంతపురము




ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం నగరాన్ని ఇరాన్ దేశం గుర్తించి అనంతపురం నగరం ప్రథమ పౌరుడైన మేయర్ మహమ్మద్ వసీం సలీంకు ఇరాన్ లో జరిగే ఆసియా మేయర్ల సదస్సుకు ఆహ్వానించింది. బుధవారం మేయర్ వసీం ఇరాన్ దేశ రాజధాని తెహరాన్ చేరుకున్నారు. అక్కడ తెహరాన్ మున్సిపల్ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈనెల 21, 22వ తేదీల్లో ఆసియన్ మేయర్స్ ఫోరం (ఏఎమ్ఎఫ్) ఆధ్వర్యంలో ఖోర్రామాబాద్ లో ఆసియన్ దేశాల్లోని మేయర్లతో పలు అంశాలపై నిర్వహించే సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో ప్రధానంగా ఆసియా దేశాల్లోని నగరాల్లో పౌరుల మధ్య మంచి సంబంధాలు పెంచడం, మెరుగైన జీవితం కల్పించడం, ఆయా దేశాల మధ్య దౌత్యం, పరస్పరం విజ్ఞానం మార్పిడి, సాంకేతిక పరిజ్ఞానంతో ఆయా నగరాల్లో చేపట్టినటువంటి కార్యక్రమాలు తదితర అంశాలపై మేయర్లు తమ అనుభవాలను వివరిస్తారు. అంతేకాకుండా ఏఎంఎఫ్ సదస్సులో ప్రధానంగా పర్యావరణం, పట్టణ ఆరోగ్యం గురించి విపులంగా చర్చించి ఆయా ప్రాంతాల్లో అనుసరిస్తున్న విధానాలను గురించి చర్చిస్తారు. ఇరాన్ పర్యటనకు అవకాశం రావడంపై మేయర్ వసీం మాట్లాడుతూ.. విజయనగర చక్రవర్తులు పాలించినటువంటి అనంతపురం జిల్లా కేంద్రం ఇతర దేశాలు కూడా గుర్తించడం గర్వకారణమన్నారు. అనంతపురం నగరం ప్రజలకు దక్కిన గౌరవంగా తాను భావిస్తున్నానని ఇరాన్ దేశంలో జరిగే సదస్సులో పాల్గొనేందుకు అవకాశం రావడం అనంతపురం గొప్పతనము అన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురంటౌన్




హిందూపురం పురపాలక సంఘంలో సాధారణ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సబిహా బాను, నఫీసాలను అందరూ ఆదర్శంగా తీసుకుని, ఆణిముత్యాలు గా మెలగాలని ఎంఈఓ గంగప్ప పేర్కొన్నారు. పట్టణంలోని నింకంపల్లి ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పాఠశాలలో పనిచేస్తున్న సబిహా బాను, రాష్ట్రస్థాయికి ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా, అదే విధంగా సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ అహ్మద్ నగర్ ఉర్దూ పాఠశాలలో పనిచేస్తున్న నఫీసా బేగం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. ఇద్దరిని బుధవారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు పట్టణంలోని అజిజియా పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అజిజియా ఉన్నత పాఠశాల హెచ్ఎం రంగనాయకులు, ఉపాధ్యాయులు వసీం పాల్గొన్నారు.

# అమరా హాస్పిటల్ వారిచే అత్యాధునిక రక్త నిల్వ కేంద్రాన్ని ప్రారంభం.!

ప్రజా భూమి, చంద్రగిరి:



తిరుపతిలోని అమరా హాస్పిటల్లో బ్లడ్ సెంటర్ ను చైర్మన్ డాక్టర్ ప్రసాద్ గౌరినేని, మేనేజింగ్ డైరెక్టర్ %ౠ% డాక్టర్ రమాదేవి గౌరినేని బుధవారం ప్రారంభించారు. డాక్టర్ రమాదేవి గౌరినేని ప్రారంభించిన సమయంలో ఆమె రక్తాన్నిదానం చేసారు.కొత్త బ్లడ్ బ్యాంక్ లో అధునాతన సాంకేతికత మరియు రక్త సేకరణ, పరీక్ష, ప్రాసెసింగ్ మరియు నిల్వ సౌకర్యాలు ఉన్నాయి. హెూల్ బ్లడ్, ప్యాక్డ్ సెల్స్, సెలైన్ వాష్డ్ ఆర్బిసి, ఫ్రెష్ ఫ్రోజెన్ ప్లాస్మా, క్రియోప్రెసిపిటేట్, ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా, ప్లేట్లెట్ లేట్ కాన్సంట్రేషన్, సింగిల్ వంటి అన్ని ఉత్పాదనలు డోనర్ ప్లేట్లెట్స్, సింగిల్ డోనర్ ప్లాస్మా రోగులకు అందుబాటులో ఉంటాయి. 24 గంటలూ రోగులకు అందుబాటులో ఉండే ఈ నూతన రక్త నిల్వ కేంద్రాన్ని అమరా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్.రమాదేవి సంప్రదాయబద్ధంగా పూజాదికాలు నిర్వహించి ప్రత్యేక కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి గౌరీనేను మాట్లాడుతూ ఈ రక్త కేంద్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకే కాకుండా ఇతర రక్తసంబంధిత ఉత్పత్తులు కావాలనుకునే వారందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ నూతన రక్త కేంద్రం రోగులకు 24 గంటలూ తమ సేవలను అందిస్తుందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం రక్త సంబంధిత ఉత్పత్తులు అవసరానికి అనుగుణంగా అందుబాటులో లేవని, అందువల్ల రక్తదాతలు పెద్దఎత్తున ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో, డాక్టర్ ప్రసాద్ గౌరినేని డైరెక్టర్, పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ & డాక్టర్ రమాదేవి గౌరినేని, ఛైర్మన్, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, మరియు బ్లడ్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్ ఇతర వైద్యులు సిబంది పాల్గొన్నారు .

# శ్రీ భ్రమరాంబికఅమ్మవారి కుంబాభిషేకమహెూత్సవం.!

ప్రజా భూమి,చంద్రగిరి:

శ్రీభ్రమరాంబికమల్లికార్జున దేవాలయంలో బుధవారం శ్రీ భ్రమరాంబికఅమ్మవారికి కుంభాభిషేక మహెూత్సవం జరిగినది. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మరియు నాగాలమ్మ ప్రతిష్ట , రాహుకేతు ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆలయ ధర్మకర్తల మండలి ఏ. చెంగారెడ్డి , ఉమాపతి రెడ్డి , కేశవ రెడ్డి , ఉదయకుమార్ రెడ్డి , బాలయ్య , సుబ్బారావు, ఆలయం మేనేజర్ లీలా ప్రకాష్ , ఆలయ ప్రధాన అర్చకుడు దివాకర్ స్వామి . ధర్మేంద్ర స్వామి, వంశీ స్వామి మరియు గ్రామ ప్రజలు మహిళలుపాల్గొన్నారు. దేవాలయంలో అమ్మవారి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సుమారు 700 మందికి అన్నదానకార్యక్రమంనిర్వహించారు. భక్తులు పెద్దలు పెద్ద సంఖ్యలోపాల్గొని





తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సర్వేంద్రియం నయనం ప్రధానం

ప్రజాభూమి,రామచంద్రాపురం,

సర్వేంద్రియం నయనం ప్రధానం,అనగా అన్ని ఇంద్రియాలలో కంటే కంటి చూపు ప్రధానమైనదని వెంకటేష్ ఆర్ఎంపి డాక్టర్ అన్నారు. తిరుపతిలోని అమెరికన్ లేజర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం మండలంలోని గంగిరెడ్డిపల్లి స్వయం సహాయక మహిళా భవనంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో దూరపు చూపు,దగ్గర చూపు, చెత్వారం,మసక,శుక్లాం వంటి పలు కంటికి సంబంధించిన వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు.మందులు ఉచితంగా అందించారు.కంటి అద్దాలు అవసరమైన వారికి 800 రూపాయలకే ఇవ్వనున్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్లు చేసుకోవాల్సిన వారికి ఆరోగ్యశ్రీ పథకం ఉచితంగా చేయనున్నామన్నారు.ఆపరేషన్లు అవసరమైన వారు ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ కార్డులను



తీసుకురావాలని సూచించారు. వైద్య శిబిరంలో గంగిరెడ్డిపల్లి కమ్మ కండ్రిగ, ఎస్టీ కాలనీ,గెరికిచేను పల్లి,గొల్లపల్లి మిట్టూరు తదిర గమాల నుంచి 300 పైగా వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ వైద్య శిబిరాన్ని కె.కేశవ,జె.రాజేష్ ల ఆధ్వర్యంలో నిర్వహిం పబడింది.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండల పరిధిలోని సి. రామాపురం గ్రామంలో బుధవారం నాడు 63 వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలలో భాగంగా సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరంజన్ బాబు మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండలన్నారు. ఈ వైద్య శిబిరంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, ఫార్మా డి కో ఆర్డినేటర్ జ్యోతి బసిని పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. అనంతరం నిర్వహించిన అతిథి ఉపన్యాసంలో తి.తి.దే. చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ డాక్టర్. కె.వి. గోపినాథ్ మాట్లాడుతూ




అధిక మోతాదులో మందులు వాడితే భవిష్యత్తులో వాటి పరిణామం తీవ్రంగా ఉంటుందని వివిధ అవయవాల మీద తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

## -ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

ప్రజాభూమి, రాప్తాడు, కనగానపల్లె

నియోజకవర్గం లోని రాప్తాడు, కనగానపల్లి గ్రంథాల శాఖలో గ్రంథాలయ అధికారులు వీరనారాయణరెడ్డి గోవిందుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా 57వ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనగానపల్లి సర్పంచ్ అంకె పరిమళా రామకృష్ణ , ఎంపీటీసీ భాస్కర్లు హాజరయ్యారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండారాలు అని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వోగంచేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు .ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో పిల్లలు సెల్ ఫోన్లు, ఫేసుబుక్, వాట్సాఅప్, విడియో గేమ్స్ పై సమయాన్ని వృధాచేయకుండా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు గ్రంథాలయం వైపు మల్లించి, గ్రంథాలయంలో లభించే పలు రకాల పుస్తకాలపై అవగాహన కల్పించి పుస్తకపట్నంపై శ్రద్ధ తీసుకొనేలా కృషి చేయవలసిందిగా తెలియజేసారు. అలాగే పుస్తకాలకు మించిన స్నేహితులు లేదని ప్రతివిద్యార్థి గ్రంథాలనికి వచ్చి విజ్ఞానాన్ని పెంపోందించుకోవలని మీకు నచ్చిన చాలా పుస్తకములు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రతిఒక్కరు



ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి బహుమతులు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో హెచ్ఎం అబ్బాస్ , యోగా గురువు సుబ్బరాయుడు , రిటైర్డ్ గ్రంథాల అధికారి కృష్ణయ్య , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 2047నాటికి సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము

2047 నాటికి సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పిలుపునిచ్చారు. 2047 నాటికి సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గుత్తి మండలంలోని జక్కలచెరువు గ్రామ ఎస్టీ కాలనీలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైకిల్ సెల్ ఎనీమియా వ్యాధి పరీక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి అమ్మాయికి రక్త పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పరీక్షలు తరచుగా చేపట్టాలని సూచించారు. 2047 నాటికి సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన భారతదేశ నందు జరిగేలా తమ వంతు కృషి చేయాలని ప్రతి ఒక్కరికి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా వైద్య బృందం అధికారులు ఏర్పాటు చేయాలని, దీనిని ఇంకా వేగవంతంగా పూర్తి చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు. అనంతపురం జిల్లా నందు షెడ్యూలు తెగలకు సంబంధించిన ప్రజలు 0- 40 ఏళ్ల మధ్య వయసున్న ప్రజలు సుమారుగా 50,500 మంది ఉన్నారని, సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి పరీక్ష సంబంధించి 20,400 కిట్లు ప్రభుత్వం నుండి సప్లై చేయడం జరిగిందని, ఈ నాటికి 9 వేల మందికి పరీక్షలు పూర్తి చేయడం జరిగిందని, సెల్ ఎనీమియా వ్యాధి పరీక్ష చేయించుకున్న వారికి కార్డు ఇవ్వడం జరుగుతుందని, భవిష్యత్తులో దీనికి సంబంధించి ఏదైనా సమస్యలు ఉన్నచో ఆ కార్డు నెంబర్ ద్వారా వారికి చికిత్స అందడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే



విధంగా ఈ నెలాఖరి లోపల పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జక్కల చెరువు ఎస్టీ కాలనీలో 38 మందికి జిల్లా కలెక్టర్ సమక్షంలో సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి పరీక్షలు నిర్వహించారు. సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి పరీక్షలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు మరింత కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎల్డిఓ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ శైలజ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, తహసీల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, సిహెచ్ఓలు నాగవేణి, మోనాలిసా, ఏఎన్ఎం సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# సోలార్ ఫిటింగ్ ద్వారా విద్యుత్ చార్జీలను తగ్గించుకోవచ్చు రోశయ్య




ప్రజాభూమి పోరుమామిళ్ల: గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రతి గృహంలో సోలార్ ఫిట్టింగ్ చేసుకోవడం ద్వారా విద్యుత్ చార్జీలను తగ్గించుకోవచ్చని గ్రీన్ ఎనర్జీ సోలార్ సిస్టమ్స్ బ్రాంచ్ మేనేజర్ రోశయ్య తెలిపారు. బుధవారం పోరుమామిళ్ల పట్టణంలో వారు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సోలార్ సిస్టమును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రాజేష్, రవి పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి రావాల్సిన అన్ని రకాల బకాయిలను వంద శాతం వసూలు చేయాలి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీకి రావలసిన అన్ని బకాయిలను వంద శాతం వసూలు చేయాలని మున్సిపల్ చైర్మన్ డా.వల్లెపు వరప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రాముడు,మున్సిపల్ చైర్మన్ డా.వి.వర ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ ల తో కలిసి వార్డు సచివాలయం అడ్మిన్, వెల్ఫేర్, అమీనిటీ, శానిటేషన్ సెక్రటరీ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ అడ్మిన్ సెక్రటరీ లు మున్సిపాలిటీకి రావసిన ఆస్తిపన్ను,నీటి పన్ను,ఖాళీ జాగాల పన్ను, ఇతర అన్నిరకాల పన్నులను వంద వందశాతం వసూలు చేయాలన్నారు.అమీనిటి సెక్రటరీ లు పట్టణము లో ఉన్న అక్రమ కొళాయిలను గుర్తించి ఈ నెలాఖరు లోపు రెగ్యులర్ చేయించాలని సిబ్బందికి తెలి పారు.లేనియెడల సదరు అక్రమ కొళాయి లను తొలగించడమే కాకుండా వారి నుండి అపరాధ రుసుము వసూలు చేయాలని సూచించారు. శానిటేషన్ సెక్రటరీ లు పట్టణ పరిశుభ్రత గురించి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.విధుల యందు సిబ్బంది నిర్లక్షం వహిస్తే వారిపై శాఖాపర మైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డి.ఈ.రమణా రెడ్డి ,రెవెన్యూ అధికారి ముని కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేజర్ సర్పంచ్ సుధాకర్ ను పరామర్శించిన ఎంపిటిసి రమణ



ప్రజాభూమి పోరుమామిళ్ల: పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఆరోగ్యం బాగాలేక కడప బాలాజీ హాస్పిటల్ నందు అపెండిసైటిస్ ఆపరేషన్ జరిగిన విషయం తెలిసి రంగసముద్రం ఎంపిటిసి కలవకూరి రమణ కడప హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించటం జరిగినది. ఆయన ఆరోగ్యం మెరుగుపడి తొందరగా ఇంటికి రావాలని కోరారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం

## - ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల. యోగాంజనేయులు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ ముగింపు సమావేశాలు జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల. యోగాంజనేయులు తెలిపారు. కళాశాల గ్రంథాలయ శాఖ అధిపతి పొట్లన్నగారి మాధవరావు మాట్లాడుతూ విద్యార్థులకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ఉద్దేశం కుగ్రామములో ఉండే ప్రతి మనిషికి సహితం గ్రంథాలయా పై అవగాహన కోసము ప్రతి సంవత్సరము నవంబర్ 14 నుండి 20 వ తేది వరకు నిర్వహించబడును. మొదటిగా జాతీయ వారోత్సవాలు 1968 నుండి ప్రభుత్వం నిర్వహించడం జరిగింది. వారం రోజుల పాటు నిర్వహించిన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు వారి నైపుణ్య, ప్రతిభ లకు గాను మొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను బుధవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశాలలో అందజేసారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్ర ఉపన్యాసకులు బాలగొండ గంగాధర్, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ నాగలక్ష్మి దేవి, కామర్స్ అధ్యాపకురాలు డాక్టర్ మల్లేశ్వరమ్మ, పీడి తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమెరికాలో తెలుగువారిని కలిసిన మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జునరెడ్డి



ప్రజా భూమి పోరుమామిళ్ల: అమెరికాలోని వర్జినియ రాష్ట్రంలోని రిచ్ మండ్ లో బుధవారం మన తెలుగు ఎన్నారై లతో మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి వారితో సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా వారితో అనేక విషయాలను చర్చించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారిని వైయస్సార్ సిపి పార్టీ అభిమానులను కలవడం చాలా ఆనందంగా ఉందని.ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కాకపోవడం చాలా బాధ కలిగిస్తుందిరాష్ట్రం అభివృద్ధి జరగాలంటే జగనాన్నే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని వారు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, రాజగోపాల్, శశికాంత్, శివారెడ్డి, రాము, రత్నకుమార్, మధుసూదన్ రెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.

# గుత్తి లక్ష్మీదేవి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల మండల పరిధిలోని నల్లపు రెడ్డి పల్లి గ్రామానికి చెందిన గుత్తి లక్ష్మీదేవి బుధవారం మరణించడంతో ఆమె భర్త జోగయ్య, కుమారులు ఆర్ టీ సి కంట్రోలర్ ఆదినారాయణ ఆచారి, వెంగముని, కోడళ్ళు రాధామణి, అరుణ, మనవడు యతీశ్వర, అన్వేష్, మనవరాలు మౌనిక లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి, పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ చూపు కోల్పోయిన వారికి చూపు ఇచ్చే నేత్రదానం ప్రతి ఒక్కరు ప్రోత్సాహించాలని,మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే కళ్ళు దానం చేయడం ద్వారా ఈ ప్రపంచాన్ని చూడలేక అవస్థలుపడుతున్న అంధులకు ఇవ్వడం జరుగుతుంది. కావున బంధువులు లేదా సన్నిహితులు మరణించిన అనంతరం కుటుంబ సభ్యులు నేత్ర దానానికి అంగీకరించి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇవ్వవలసినదిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# పెన్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

**15 ట్రాక్టర్లను అధికారులకు పట్టించిన ఇసుక క్వారీ నిర్వాహకులు**

**ఒక్కో వాహనానికి 10,000 జరిమానా విధించిన తహసిల్దార్ రమణమ్మ**



ప్రజా భూమి ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండలం దర్జీపల్లి, గొల్లపల్లి సమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక క్వారీ నుండి అక్రమంగా తరలిస్తున్న 15 ట్రాక్టర్లను బుధవారం తెల్లవారుజామున క్వారీ నిర్వాహకులు పోలీసులకు పట్టించారు అందజేశారు రాత్రి రెండు గంటలకు కడప,వివిధ ప్రాంతాల నుండి పెన్నా నది దర్జీపల్లి క్వారీ వద్దకు చేరుకున్న ట్రాక్టర్లు క్వారీ యజమాని వద్ద ఇసుకను నింపుకోకుండా నేరుగా క్వారీ వద్ద ఉన్న పెన్నానదిలోకి వెళ్లి కూలీలతో ఇసుకను డాక్టర్లకు నింపుకొని బయటికి వస్తూ ఉండగా గుర్తించిన క్వారీ నిర్వాహకులు ట్రాక్టర్లు బయటకు వెళ్లకుండా వాహనాన్ని అడ్డుపెట్టి పోలీసులకు సమాచారం చరవేశారు స్థానిక ఎస్సై శివప్రసాద్ పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేయడంతో పోలీసులు ఘటనా స్థలం వద్దకు వెళ్లి వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు తహసిల్దార్ రమణమ్మకు అప్పగించడంతో మొదటి తప్పుగా భావించి ఒక్కో వాహనానికి10000 వేలు జరిమానా వేయించడం జరిగింది.ఇకమీదట రాత్రిపూట అక్రమంగా తరలిస్తే ఉపేక్షించే పరిస్థితి ఉండదని అధిక మొత్తంలో జరిమానా విధించాల్సి వస్తుందని ట్రాక్టర్ యజమానులను తాసిల్దార్ హెచ్చరించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన టైం ప్రకారం ఉదయం 6 నుండి సాయంత్రం ఆరు వరకు ఇసుకలు తరలించే అనుమతి ఉందని ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన క్వారీ వద్దనే ఇసుక కూలీలతో లోడింగ్ చేయించుకోవాలని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు నిబంధనలను అధిక మించి రాత్రిపూట ఎప్పుడు పడితే అప్పుడు ఇసుకను తరలించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భూసేకరణ భూములపరిశీలన చేసిన కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్

## నష్టపరిహారం అక్రమార్కులకు వెళ్ళిందిని రైతుల ఫిర్యాదు





ప్రజాభూమి పోరుమామిళ్ల: బెంగుళూరు– అనంతపురం వయా శింగరాయకొండ మీదుగా అమరా వతి కి నూతనంగా మంజూరైన "సిక్స్ వే",ఎన్ హెచ్167బి.జాతీయ రహదారుల నిర్మాణం భూసేకరణ లో జరిగిన అక్రమాలపై,జరుగుతు న్న పనులను బుధవారం కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె నేరుగా భాదితులను విచారించారు. పోరుమామిళ్ల మండలం బొప్పాపురం, చెన్నారెడ్డిపేట, పేరమ్మగారిపల్లి, బ్రహ్మంగారిమఠం మండలం లోని ముడుమాల, వెంకటాపురం ప్రాంతాల్లో రోడ్డు పనులు తనిఖీ చేశారు. జాతీయ రహదారినిర్మాణంలో భూములు మావి కోల్పోతే సిద్దు గురివిరెడ్డి అనే వ్యక్తికి ఏవిధంగా నష్టపరిహారం ఇస్తారని, కనీసం అధికారులు మాకు చెప్పలేదని రైతులు జాయిం ట్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. మరి కొందరు మాభూములకు నష్ట పరిహారం చెల్లించలేదని, దళారులు ఏది చెబితే అది రాస్తున్నారని పిర్యాదు చేశారు. దీంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాఎందుకు చేశారని, వారికి నష్టపోయిన వివరాలు నాకు పంపితే నష్ట పరిహారం మంజూరు చేయిస్తామన్నారుపంటలు సాగుచేసుకోవాల్సిన వ్యవ సాయ భూములు ఇంటి స్థలాలకు ఎలా కేటాయించారని తహశీల్దార్ పై మండిపడ్డారు. చెన్నారెడ్డిపేట దగ్గర ఓ వ్యవసాయ భూమి ఇంటి ప్లాట్ లు వేసి జాతీయ రహదారి నిర్మాణంలో పోయాయని నష్ట పరిహారం చెల్లించలేదని యజమా ని జాయింట్ కలెక్టర్కు విన్నవించగా వ్యవసాయ పొలాల్లో ఇంటి ప్లాట్లు వేశారని తహశీల్దార్ ను అడిగారు. దీంతో నాది ఒక్కటే గాదని పోరు మామిళ్ల పట్టణం అంతఇలానేచేస్తు న్నారని చెప్పడంతో ఆమెఅసహనం వ్యక్తం చేశారు.జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన వారందరికీ ఏ సమస్యలు వచ్చిన పరిష్కరించినష్ట పరిహారం అందించి న్యాయం చేస్తామన్నారు. భూములు కోల్పోయిన లబ్ధిదారులకు నేరుగా నష్టపరిహారం చెల్లించా లని,దళారు లనుదరి చేరనివ్వరాదని,అలాదళారు లు వస్తే వారిని నేరుగా జైలుకు పంపుతామన్నారు. బాదితులందరికి నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుం టామని తెలి పారు.రంగసముద్రం రెవెన్యూపొలం లో సర్వే నెంబర్ 1185/1లో జాతీ య రహదారి నిర్మాణం లోభూమి కోల్పో యిన మాకు హైకోర్టు ఉత్త ర్వుల మేరకు నష్టపరిహారం చెల్లించాలనిఈరి గురమ్మ అలి యాస్ తెరేసమ్మ ఇచ్చిన అర్జీని,హై కోర్టు ఉత్తర్వులను అందించగా ఉత్తర్వులను పరిశీలిం చి నష్టపరి హారం అందించేందుకు నివేదికను నాకు పంపమని జాయింట్ కలెక్టర్ బద్వేలు ఆర్డీఓ చంద్రమో హన్ ను ఆదేశించారు. మాకుఅధికారులు తీరని అన్యాయం వహిస్తున్నారని తమరైన మాకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు.వారం రోజుల్లో నివేదిక తీసుకుని నష్టపరి హారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ సుధాకర్ రెడ్డి, విఆర్వోలు,సర్వేయర్లు,హై వే అథారిటీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్లు పెంచి ప్రజల ఇబ్బందులు తీర్చాలి : సిపిఐ




ప్రజాభూమి పోరుమామిళ్ల: ప్రతి ఒక్కరికి దైనందిన జీవితంలో నిత్యం ఏదొక రూపములో అవసరమవుతున్న ఆధార్ కార్డులో తప్పుల సవరణ, అబ్డేట్, ఇతరత్రా వాటిని సరిచేసేందుకు పోరుమామిళ్ల పట్టణంలో పర్మినెంట్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ మండిపడ్డారు. ఆయన పోరుమామిళ్ల పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టంలో ఒకే ఒక ఆధార్ సెంటర్ ఉండడం వలన అది ఎప్పుడు పని చేస్తుందో, చేయదో అర్థంకాక ప్రజలు, విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. పోరుమామిళ్ల మండలం అతి పెద్ద మండలం చుట్టు పక్కల ఉన్న కాశినాయన, కలసపాడు, బి. కోడూరు మండలాల నుండి అధిక సంఖ్యలో పిల్లలు, ప్రజలు చదువు కోసం, ఇతర అవసరాలకు వస్తుంటారు. పోరుమామిళ్ల పట్టణంలో బాడుగ ఇళ్లల్లో కుటుంబాలుఉంటూ పిల్లలను చదువుకు పంపించి ఉండే పరిస్థితి ఏర్పడింది. నాలుగు మండలాల విద్యార్థులకు ప్రజలకు సరిపడు ఆధార్ సెంటర్లో ఉండాలి. తప్ప కేవలం ఒక ఆధార్ సెంటర్ ఉండడంతో విద్యార్థులు తీరని కష్టాలు పడుతున్నారు. అలాగే అధిక జనాభా, కలిగిన మండలం. అది కూడా వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీ వో సిబ్బంది, రకరకాల అధికారులని, సరాసరిగా వెళ్లి ఆధార్ కేంద్రంలో అప్డేట్ చేసుకుంటే, పడగాపులు కాస్తున్న పేద మధ్యతరగతి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఒకసారిఉన్న త అధికారులు ఆలోచించాలనీప్రతి సచివాలయంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేస్తే, విద్యార్థులు,ప్రజలు పడగాపులు కాసే పరిస్థితి ఉండద న్నారు.అలాగే గతంలో పోస్ట్ ఆఫీస్ లో, బ్యాంకుల్లో ఆధార్ అప్డేట్ చేస్తే ఇంత సమస్య ఉండేది కాదన్నారు. ఈ నెలలో 10వ తరగతి విద్యార్థు లు ఫీజులుకట్టేపరిస్థితి,అందువలన ప్రతి విద్యార్థి ఆదార్ అప్డేట్ అప్డేట్ చేసే పరిస్థితి ఒకసారి ఆధార్ కార్డు అప్డేట్ చేస్తే విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయాలని,ఈ సమస్యను పరిష్కారం చేసి పర్మినెం ట్ ఆధార్ సెంటర్లు పోస్ట్ ఆఫీస్,ప్రతి బ్యాంకులో ఏర్పాటు చేయడం వలన ఈ సమస్యను పరిష్కారం అవు తుంది తప్ప లేకపోతే విద్యార్థుల భవిష్యత్తుఅగమ్య గోచరంగాఉంటుందన్నారు.మీసేవ సెంటర్ల లో పర్మినెంట్ ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు.

# సాగుకు పనికిరాని భూమిలో మొక్కల పెంపకం



ప్రజాభూమి, బి.కోడూరు

సాగుకు అనుకూలం లేని భూమిలో అంతరించిపోతున్న వివిధ రకాల వృక్ష జాతుల పెంపకం కోసం ఏర్పాటు చేసిన బి కోడూరు మండల స్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి సమావేశం ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి 35 గ్రామాలకు సంబంధించిన ప్రతినిధులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థ జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ జి.లావణ్య మాట్లాడుతూ ఉమ్మడి వనరుల ఆవశ్యకత గురించి చర్చించి నీటి భద్రత, ఆహార భద్రత, పశుగ్రాస భద్రత, ఆర్థిక భద్రత, సామాజిక భద్రత కొరకు ఉమ్మడి భూమిలో మట్టి నీటి సంరక్షణ పనులు ఎంతో ఆవశ్యకత ఉంది. అని పేర్కొనడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో భాస్కర్ బాబు మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం వలన జల వనరులు పెరిగి పాడి పంటలు అభివృద్ధి జరుగుతుందని జీవజాతులకు కావలసిన పచ్చని వాతావరణం లభిస్తుందని వివరించారు. అలాగే ప్రకృతిని కాపాడేందుకు తన వంతు సహాయం సూచనలు కూడా ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధి హామీ సిబ్బంది ఈ.సి ఖాజా నవాబ్ గారు మాట్లాడుతూ ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ప్రణాళికలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని అన్నారు, అందరూ కలిసి ఉమ్మడి వనరులను అభివృద్ధి చేసుకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజలకు తరతరాల వారికి కూడా జీవనోపాధి లభిస్తుందని తెలియజేశారు. అలాగే రైతులు ముందుకు వస్తే ఉపాధి హామీ పథకం ద్వారా అనేక రకాల పండ్ల తోట పెంపకానికి అవకాశం ఇస్తామని దీని ద్వారా వారు అనేక రకాలుగా లబ్ధి పొందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది.

# చేనేత సొసైటీ పనులు పరిశీలించిన హౌసింగ్ పీడీ రాజరత్నం



ప్రజా భూమి ఒంటిమిట్ట: సిద్ధవటం మండలం మాధవరం–1 ఎస్ కే ఆర్ నగర్ గ్రామం చేనేత సొసైటీ పనులను హౌసింగ్ పీడీ రాజరత్నం బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆన్లైన్ టెండర్ ద్వారా 49,లక్షల, రూ, బద్వేల్ గ్రామ నివాసి ఓబుల్ రెడ్డి పనులు చేయడానికి టెండర్ ద్వారా దక్కించుకున్నారని, క్లస్టర్ చుట్టూ ప్రహరీ కూడా, బిల్డింగ్ పనులు, టాయిలెట్ గదులు, మెయింటినెన్స్ పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు నాసిరహంగా పనులు చేపడితే గుత్తేదారుని బిల్లులు ఆపేస్తామని అని అన్నారు స్థానిక కమిటీ సభ్యులు గంజి సుబ్బరాయుడు మాట్లాడుతూ చేనేత సొసైటీ కింద కమిటీ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గత వైసిపి ప్రభుత్వం లో టెండర్ తగ్గించుకున్న గుత్తేదారులు కొలతలు లేకుండా, పనులు చేస్తున్నారని దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# పీబిసీ ద్వారా కాలువకు నీరు విడుదల

## - బీటెక్ రవి, మునిరెడ్డి లకు రైతులు కృతజ్ఞతలు

ప్రజాభూమి, వేంపల్లె

పులివెందుల బ్రాంచ్ కెనాల్ ద్వారా మండలంలోని పాములూరు, కత్తులూరు, అయ్యవారిపల్లి, అమ్మగారిపల్లి గ్రామాలకు సాగు, తాగు నీరును బుధవారం విడుదల చేసినట్లు వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నీటి లభ్యత తగ్గి బోర్లు ఇంకిపోయాయని, దీంతో పంటలు దెబ్బతిని నష్టపోయే పరిస్థితి నెలకొని ఉందని రైతులతో కలిసి కన్వీనర్ రామమునిరెడ్డి పీబిసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారి రాజశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పీబిసీ నుంచి కొత్తపల్లి చెరువుకు,అక్కడినుంచి కత్తులూరు, అమ్మగారిపల్లి కాలువకు నీరు విడుదల చేస్తామని రైతులకు హామీనిచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బుధవారం పీబిసీ ద్వారా నీటిని విడుదల చేశారు. దీంతో ఆయా ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే టిడిపి పులివెందుల ఇంఛార్జి బీటెక్ రవి, కన్వీనర్ రామమునిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారిలను రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

